జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
మంగళవారం - 25 - మార్చి - 2025

# పార్లమెంటులోని కాఫీ ప్రియులకు శుభవార్త: సీఎం చంద్రబాబు

అమరావతి : దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటుపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. పార్లమెంటులో కాఫీ ప్రియులకు శుభవార్త... మీరు ఇకపై పార్లమెంటు ఆవరణలోనే తయారుచేసిన అరకు కాఫీని ఆస్వాదించవచ్చు అంటూ ట్వీట్ చేశారు. "మన్ కీ బాత్ కార్యక్రమంలో అరకు కాఫీ గురించి ప్రోత్సాహ వచనాలు మాట్లాడిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. అలాగే, పార్లమెంటు ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేసుకునేందుకు ఎంతో ఉదారంగా అనుమతి ఇచ్చిన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ధన్యవాదాలు. ఈ మైలురాయి వంటి ఘటనను సాకారం చేయడంలో తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముఖ్యంగా, పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు కావడం మన గిరిజన రైతులకు గర్వకారణం. వారి అంకితభావం, కృషి అరకు కాఫీని జాతీయస్థాయిలో ఉన్నతంగా నిలిపాయి. మనం ప్రతి కప్పును ఆస్వాదిస్తున్నప్పుడు మన గిరిజన రైతుల స్ఫూర్తిదాయక ప్రస్థానాన్ని కూడా గుర్తుచేసుకుందాం" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు పార్లమెంటు ఆవరణలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవం ఫొటోలను కూడా చంద్రబాబు పంచుకున్నారు.ం

# రేవంత్ కు ఢిల్లీ పిలుపు - పదవులపై కొత్త ఫార్ములా, విస్తరణ..!!

హైదరాబాద్ : తెలంగాణలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయింది. ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ పూర్తి కాలేదు. పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ గా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు తీసుకున్న తరువాత సమూల ప్రక్షాళన దిశగా నిర్ణయాలు జరుగు తున్నాయి. ఇదే సమయంలో సీఎం రేవంత్ కు ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. మంత్రివర్గ విస్తరణ కు దాదాపు ముహూర్తం ఖరారైంది. పోస్టుల పై కొత్త ఫార్ములా సిద్దమైంది. ఉగాది వేళ తెలంగాణలో రాజకీయంగా కీలక నియామకాలు జరిగేందుకు కసరత్తు జరుగుతోంది.

ఢిల్లీలో మంత్రాంగం

సీఎం రేవంత్ తో తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలకు అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. దీంతో, ఢిల్లీకి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ చీఫ్ ఈ సాయంత్రం చేరుకోనున్నారు. కేసీ వేణు గోపాల్ తో సమావేశం కానున్నారు. ఇప్పటికే మీనాక్షి నటరాజన్ పార్టీ అధినాయకత్వంతో రాష్ట్రం లో ప్రభుత్వం - పార్టీ పరిస్థితుల పైన చర్చించారు. మంత్రివర్గ విస్తరణ పైన సూత్ర ప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు.ఢిల్లీ కేంద్రంగా కీలక మంత్రాంగం కొనసాగుతోంది. ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ.. పీసీసీ కొత్త కార్యవర్గం.. నామినేటెడ్ పోస్టుల భర్తీకి తాజా పర్యటనలో రేవంత్ కు గ్రీన్ సిగ్నల్ వస్తుందని చెబుతున్నారు.

కొత్త ఫార్ములా

మంత్రి పదవుల ఖరారు పైన కొత్త ఫార్ములా అమలు చేస్తోంది. అందులో భాగంగా పార్టీ నేతలకు కీలక సూచనలు చేసింది. హైకమాండ్ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల పైన ఆరా తీసినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలు.. హామీల అమలు గురించి చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మంత్రివర్గం విస్తరణ కోసం ఆశావాహులు చాలా కాలంగా నిరీక్షిస్తున్న విషయం పైన చర్చ జరిగింది. ఇప్పటికే మంత్రివర్గ విస్తరణ.. పదవుల పైన ఢిల్లీ నేతలు ప్రతిపాదనలు కోరగా రాష్ట్ర నేతలు సమర్పించారు. ఇప్పుడు ఆ పేర్ల పైన సామాజిక - ప్రాంతీయ సమీకరణాలతో కూర్పు దిశగా కసరత్తు జరుగుతోంది. రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ముస్లిమ్ మైనారిటీ వర్గం నుంచి ఎవరు ఆమాత్యులుగా లేరు. ఈ సారి మంత్రివర్గంలో మైనారిటీ వర్గం నుంచి ఒకరికి మంత్రి పదవి దక్ ఛాన్స్ కనిపిస్తోంది.

ఉగాదికి విస్తరణ

అదే విధంగా ఎస్సీ ల నుంచి మాల, మరో రెడ్డితో పాటు ఒక బీసీలకు దక్కే అవకాశాలు ఉన్నాయి. బీసీ వర్గానికి డిప్యూటీ సీఎం అంశం ప్రస్తుతం తెర మీదకు వచ్చింది. ఇక, పీసీసీ కార్యవర్గం కూర్పులోనూ హైకమాండ్ అభిప్రాయ సేకరణ చేస్తోంది. వర్కింగ్ ప్రెసిడెం ట్స్ నియామకంలో మైనార్టీ- ఎస్సీ- ఎస్టీ సమీకరణం పరిగణలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. నామినేటెడ్ పెండింగ్ పదవులను ఖరారు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఉగాదికి మంత్రివర్గ విస్తరణ ఖాయమని చెబుతున్నారు. దీంతో, ఢిల్లీలో పార్టీ అధినాయకత్వంతో జరుగుతున్న మంత్రాంగం పార్టీ - కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉందని సమాచారం.

# అమెరికాలో విద్యార్థి వీసాలకు కత్తెర.. ఒక్క ఏడాదిలో 41 శాతం దరఖాస్తుల తిరస్కరణ

మొదటి పేజి తరువాయి

ఈ విద్యార్థి వీసాల సంఖ్యకు అమెరికా భారీగా కత్తెర వేస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) లో ఏకంగా 41 శాతం వీసా దరఖాస్తులను అమెరికా తిరస్కరించింది. దశాబ్దం క్రితంతో పోలిస్తే ఈ %ఖీ%-1 వీసాల తిరస్కరణ దాదాపు రెట్టింపు అయ్యింది. అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్-1 వీసాల కోసం 6.79 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 2.79 లక్షల (దాదాపు 41 శాతం) దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షల (36 శాతం) దరఖాస్తులకు అధికారులు ఆమోదం తెలుపలేదు. ఇక 2013-14 ఆర్థిక సంవత్సరంలో 7.69 లక్షల మంది విద్యార్థి వీసాల కోసం దరఖాస్తు చేసుకోగా.. 1.73 లక్షల (23 శాతం) దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. అప్పటితో పోలిస్తే గత ఏడాది తిరస్కరణకు గురైన దరఖాస్తుల సంఖ్య దాదాపు రెట్టింపుగా ఉంది. అయితే తిరస్కరణకు గురైన దరఖాస్తుల వివరాలను అమెరికా దేశాలవారీగా వెల్లడించలేదు. గత ఏడాది డిసెంబర్ 9 వరకు ఉన్న గణాంకాల ప్రకారం.. 2024 సంవత్సరం తొలి 9 నెలల్లో భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలు 38 శాతం తగ్గాయి. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఈ స్థాయిలో తగ్గడం ఇదే తొలిసారి. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ నెలవారీ నివేదికల డేటా ప్రకారం.. 2024 జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య 64 వేల మంది భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలను జారీ చేశారు. అంతకుముందు 2023 ఇదే సమయంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉంది.

ఎఫ్-1 వీసా అంటే..?

ఎఫ్-1 వీసా అనేది నాన్-ఇమిగ్రెంట్ వీసా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో ఫుల్ టైమ్ విద్యను అభ్యసించేందుకు ఈ వీసా అనుమతినిస్తుంది. అగ్రరాజ్యంలోని విద్యా సంస్థలు ఏటా రెండుసార్లు ప్రవేశాలను అనుమతిస్తాయి. ఆగస్టు %-% డిసెంబర్ సెమిస్టర్ సమయంలోనే మన విద్యార్థులు అధికంగా చేరుతుంటారు.

# ఎంపీల జీతాలను భారీగా పెంచిన కేంద్రం - పింఛను కూడా! ఎంత అందుతుందంటే..

మొదటి పేజి తరువాయి

భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకుంది కేంద్రం. వీటిని ఈసారి 24శాతం పెంచింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్?ని జారీ చేసింది. అంతేకాదు, జీతాలతో పాటు సిట్టింగ్? ఎంపీల రోజువారీ అలొవెన్సులను సైతం కేంద్రం పెంచింది. 1961 ఆదాయపు పన్ను చట్టంలో పేర్కొన్న వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా పార్లమెంటు సభ్యుల జీతం, అలొవెన్సులు, పింఛను చట్టం కింద మంజూరు చేసిన అధికారాలను ఉపయోగించి ఈ వేతన పెంపును నోటిఫై చేసింది కేంద్రం. తాజా పెంపు 2023 ఏప్రిల్? 1 నుంచి వర్తిస్తుందని తెలుస్తోంది. "పార్లమెంటు సభ్యుల జీతభత్యాలు, పెన్షన్ చట్టం, 1954 (30 ఆఫ్ 1954) లోని సెక్షన్ 3లోని సబ్ సెక్షన్ (2), సెక్షన్ 8ఎలోని సబ్ సెక్షన్ (1ఎ) ప్రసాదించిన అధికారాలను ఉపయోగించి, కేంద్ర ప్రభుత్వం సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యుల జీతం, రోజువారీ భత్యం, పింఛను, అదనపు పింఛను పెరుగుదలను సెక్షన్ 4లోని క్లాజ్ (వీ) కింద పేర్కొన్న వ్యయ ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా నోటిఫై చేస్తోంది. 2023 ఏప్రిల్ 1 నుంచి ఇది అమల్లోకి వస్తుంది," అని నోటిఫికేషన్?లో కేంద్రం పేర్కొంది. జీతం పెంపుతో కొత్తగా ఎంపీలకు అందే అమౌంట్?.. వేతనం: ఎంపీల నెలసరి వేతనం రూ.1,00,000 నుంచి రూ.1,24,000కు పెరిగింది. డైలీ అలొవెన్స్: రోజువారీ అలొవెన్స్?ని రూ.2,000 నుంచి రూ.2,500కు పెంచారు. మాజీ పార్లమెంటు సభ్యుల పెన్షన్?ను రూ.25 వేల నుంచి రూ.31 వేలకు పెంచారు. ఐదేళ్ల సర్వీసులో ఉన్న ప్రతి ఏడాది అదనపు పెన్షన్?ని నెలకు రూ.2 వేల నుంచి రూ.2,500కు పెంచారు. కర్ణాటక ప్రభుత్వం.. పార్లమెంటు ఎంపీలే కాదు.. కర్ణాటకలోని ముఖ్యమంత్రి, మంత్రులు ఎమ్మెల్యేలు కూడా ఇటీవలే జీతాల పెంపును చూశారు. 2025 బడ్జెట్ సమావేశాల రెండో దశలో.. కర్ణాటక ప్రభుత్వం ఇటీవల తమ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలకు 100 శాతం వేతన పెంపునకు ఆమోదం తెలిపింది. కర్ణాటక మంత్రుల జీతభత్యాల సవరణ బిల్లు ప్రకారం ముఖ్యమంత్రి నెలసరి వేతనం రూ.75 వేల నుంచి రూ.1.5 లక్షలకు, మంత్రుల జీతాలు రూ.60 వేల నుంచి రూ.1.25 లక్షలకు పెరుగుతాయి. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని ప్రతిపక్ష బీజేపీ వ్యతిరేకించడంతో కర్ణాటక మంత్రుల జీతభత్యాల సవరణ బిల్లు, కర్ణాటక శాసనసభ జీతభత్యాలు, పింఛన్లు, అలొవెన్సుల (సవరణ) బిల్లు 2025 గందరగోళం మధ్య, ఎలాంటి చర్చ లేకుండా ఆమోదం పొందాయి.

# నాకు ప్రాథమిక ఇంగితజ్ఞానం ఉంది.. జేపీ నడ్డాకు డీకే కౌంటర్

మొదటి పేజి తరువాయి

అదే సమయంలో బీజేపీ తప్పుడు వార్తలను ప్రచారం చేస్తోందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. జేపీ నడ్డా ఆరోపణలపై డీకే శివకుమార్ స్పందిస్తూ.. నేను %జీూ% నడ్డా కంటే ఎక్కువ సెన్సిబుల్, సీనియర్ పొలిటీషియన్ అని అన్నారు. నేను గత 36 ఏళ్లుగా అసెంబ్లీలో ఉన్నాను. నాకు ప్రాథమిక ఇంగితజ్ఞానం ఉంది. వివిధ నిర్ణయాల (కోర్టు ద్వారా) తర్వాత మార్పులు ఉంటాయని క్యాజువల్‌గా చెప్పాను. రాజ్యాంగాన్ని మార్చబోతున్నామని నేను ఎప్పుడూ చెప్పలేదని అన్నారు. ఆయన (జేపీ నడ్డా) నన్ను కోట్ చేసినా తప్పు.. ఆయన దానిని తప్పుగా చిత్రీకరిస్తున్నాడు. మాది జాతీయ పార్టీ. మా పార్టీ ఈ దేశానికి రాజ్యాంగాన్ని తీసుకువచ్చిందన్నారు. సోమవారం రాజ్యసభలో జేపీ నడ్డా మాట్లాడుతూ.. మతం పేరుతో రిజర్వేషన్లను రాజ్యాంగం అనుమతించలేదని అన్నారు. మైనార్టీలను కాంగ్రెస్ మభ్యపెడుతోంది. కర్ణాటకలో కాంగ్రెస్ ఇప్పటికే ప్రభుత్వ కాంట్రాక్టులకు మత ప్రాతిపదికన నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేసింది. ఇలాంటి చట్టాలను, విధానాలను ఉపసంహరించుకోవాలి. బీఆర్ అంబేద్కర్ మార్గదర్శకత్వంలో రూపొందించిన రాజ్యాంగాన్ని ఎవరూ మార్చలేరన్నారు.

# వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కనిపించకుండా చూడాలి

మొదటి పేజి తరువాయి



డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

ప్రభుత్వం తరపున మజ్జిగ

ఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు. ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి... వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు నివారించవచ్చని అన్నారు. మార్కెట్లు, బస్‌స్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాం తాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహ కారం అందించాలని సూచించారు. 2014-19 మధ్య కూడా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం తరపున మజ్జిగ అందించామని... ఈసారి కూడా ఎండలు తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో పశుగ్రాసం కొరతతో పాటు పశువులకు తాగునీరూ ల భించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశు వులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ .35 కోట్లతో 12,138 నీటి తొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది అధికారులు గ్రహించి, ఆ మేరకు ప్రభుత్వ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచా లని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా కార్చిచ్చుకు కారణం అయినట్లు తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరిగే అస్కారం ఉండేపరిశ్రమల్లో మరితం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన రూ.39 కోట్లు విడుదలకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి లభ్యత పెంచేందుకు గ్రామాల్లో నరేగా ద్వారా ఫాం పాండ్స్ నిర్మాణం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వేసవిలో నరేగా కూలీలకు అదనపు పనిదినాలు మంజూరు చేయడంతో పాటు... వారికి పని ప్రాంతంలో నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అటు, మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే దోమల నివారణ చర్యలు చేపట్టాలని... తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలు వ్యాధుల బారినపడకుండా చూడాలన్నారు.

# జడ్జి నివాసంలో నోట్ల కట్టలు... కీలక నిర్ణయం తీసుకున్న ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో పెద్ద మొత్తంలో నగదు కట్టలు బయటపడ్డాయన్న వార్తలు తీవ్ర కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో దిల్లీ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధుల నుంచి తప్పిస్తూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ ప్రకటించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది.

పోలీసులు సేకరించిన వీడియో ఆధారంగా...

జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగినప్పుడు పోలీసులు తీసిన వీడియోలో కాలిపోయిన నోట్ల కట్టలు కనిపించాయి. ఈ వీడియోను ఢిల్లీ పోలీస్ కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ విషయాన్ని నివేదిక రూపంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకు అందజేశారు. సుప్రీంకోర్టు ఈ విషయంపై వెంటనే స్పందించి, నివేదికలోని ఫొటోలు, వీడియోలతో సహా మొత్తం సమాచారాన్ని తన వెబ్‌సైట్‌లో ఉంచింది.

విచారణకు ముగ్గురు న్యాయమూర్తులతో కమిటీ ఏర్పాటు

ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ వీలైనంత త్వరగా విచారణ ప్రారంభించనుంది. అయితే, విచారణకు సంబంధించిన తుది గడువును మాత్రం నిర్ణయించలేదు.

ఆరోపణలను ఖండించిన జస్టిస్ యశ్వంత్ వర్మ

జస్టిస్ యశ్వంత్ వర్మ ఈ ఆరోపణలను ఖండించారు. తాను లేదా తన కుటుంబ సభ్యులు ఎవరూ గదిలో నగదు కట్టలు ఉంచలేదని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఇచ్చిన వివరణలో స్పష్టం చేశారు. ఇది తన ప్రతిష్ఠను దిగజార్చేందుకు జరిగిన కుట్ర అని ఆయన పేర్కొన్నారు. తమ నగదు లావాదేవీలన్నీ బ్యాంకుల ద్వారానే జరుగుతాయని, తాము యూపీఐ మరియు కార్డులను ఉపయోగిస్తామని తెలిపారు. ఆ గదిని సాధారణంగా ఉపయోగించని ఫర్నిచర్, సీసాలు, పరుపులు, పాత స్పీకర్లు వంటి వస్తువులను భద్రపరచడానికి స్టోర్ రూమ్ లాగా ఉపయోగిస్తామని ఆయన వివరించారు.

## ప్రధాని మోదీ ఆ సమస్యపై కూడా మాట్లాడాలి : రాహుల్‌గాంధీ

మొదటి పేజి తరువాయి

భారతదేశ భవిష్యత్తును, దేశంలో విద్యావ్యవస్థను ఖతం చేయాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఆ సంస్థ మరేదో కాదని, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అని ఆయన చెప్పారు. ఒకవేళ భారత విద్యావ్యవస్థ క్రమంగా ఆరెస్సెస్ చేతుల్లోకి వెళ్తే దేశం పూర్తిగా నాశనమవుతుందని రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో ఎవరికీ ఉద్యోగాలు రావని, దేశం పని ఖతమవుతుందని వ్యాఖ్యానించారు. దేశ రాజధాని ఢిల్లీలో %చీూఖ×% నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. అన్ని విద్యార్థి సంఘాలు కార్యక్రమానికి వచ్చినందుకు తనకు సంతోషంగా ఉందని చెప్పారు. దేశంలో ఏం జరుగుతుందో విద్యార్థులకు చెప్పాల్సిన బాధ్యత విద్యార్థి సంఘాలపైనే ఉందన్నారు. దేశంలోని అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్సెలర్స్‌లో ఆరెస్సెస్ ఆధిపత్యం ఉన్నదని రాహుల్‌గాంధీ చెప్పారు. ఇక ముందు రాష్ట్రాల్లోని యూనివర్సిటీలకు వీసీలను కూడా ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసే రోజులు రాబోతున్నాయని అన్నారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరమని, అలా జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ప్రస్తుతం దేశంలో నిరుద్యోగ సమస్య ప్రధాన సమస్యగా ఉన్నదని రాహుల్‌గాంధీ అన్నారు.అన్నా కొన్ని రోజుల క్రితం ప్రధాని మోదీ పార్లమెంటులో కుంభమేళా గురించి మాట్లాడారని, తాను ఆయనకు ఒక విషయం చెప్పదల్చుకున్నానని రాహల్‌గాంధీ అన్నారు. కుంభమేళా గురించి మాట్లాడటం మంచి విషయమేగానీ, ఆయన దేశ భవిష్యత్తు గురించి మాట్లాడితే బాగుండేదని అభిప్రాయపడ్డారు. దేశంలోని యువతను మోదీ ప్రభుత్వం నిరుద్యోగులుగా మార్చిందని, కాబట్టి ప్రధాని మోదీ ఆ సమస్యపై కూడా మాట్లాడాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు.

# డీలిమిటేషన్ పై పవన్ కల్యాణ్ ఏమన్నారంటే..?

అమరావతి : కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై కుట్ర చేస్తోందని, డీలిమిటేషన్ పేరుతో పార్లమెంట్ లో దక్షిణాది ప్రాధాన్యం తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా మద్దతు కూడగట్టేందుకు ఇటీవల చెన్నైలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీలతో ఆయన అఖిలపక్ష సమావేశం కూడా నిర్వహించారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. దీనిపై సర్వత్రా చర్చ జరుగుతున్న వేళ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తాజాగా స్పందించారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి ర్విభజనకు సంబంధింఎలాంటి ప్రకటనా వెలువడలేదని గుర్తుచేశారు. ఈ విషయంలో ముందస్తు నినాదాలు విభజనకు దారితీస్తాయని చెప్పారు. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకూడదని తాను కూడా కోరుకుంటానని అన్నారు. అదేసమయంలో ఎన్డీయే కూటమి సభ్యుడిగా దక్షిణాదికి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి సీట్లు తగ్గవని స్పష్టం చేశారు. దక్షిణాది ప్రజలపై కేంద్రం హిందీ భాషను రుద్దుతోందనే ఆరోపణలపై స్పందిస్తూ.. ప్రజలపై బలవంతంగా ఇతర భాషలను రుద్దే ప్రయత్నాన్ని తాను కచ్చితంగా వ్యతిరేకిస్తానని తేల్చిచెప్పారు. తాను ఎన్నడూ మాట మార్చలేదని వివరించారు.

# తానా మహాసభలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం..!

మొదటి పేజి తరువాయి

ప్రతి పదేళ్లకు ఒకసారి డెట్రాయిట్‌లో మహాసభలు జరగడం ఆనవాయితీగా కనిపిస్తోంది. 2005, 2015 సంవత్సరాల్లోనూ ఇక్కడే తానా మహాసభలు జరిగాయి. ఇప్పుడు కూడా ఆ ఆనవాయితీకి కొనసాగిస్తూ 2025 మహాసభలను సైతం అక్కడే నిర్వహించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే తాజాగా తానా 24వ సభలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతినిధులు ఆహ్వానం అందజేశారు. జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసానికి వెళ్లిన తానా ప్రతినిధులు ఆయనకు ఆహ్వానపత్రికను అందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో తానా కాన్ఫరెన్స్ ఛైర్మన్ నాదెళ్ల గంగాధర్, మాజీ అధ్యక్షుడు కోమటి జయరామ్, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్ర సహా పలువురు ఉన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని తానా కాన్ఫరెన్స్ నాయకులు కలిసి మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. అలానే ఈ మహాసభలకు ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అసెంబీ లోని స్పీకర్ చాంబర్‌లో ఆయనను కలుసుకున్న తానా ప్రతినిధులు సభ వివరాలను తెలియజేసి, ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఢిల్లీలో కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, పెమ్మ సాని చంద్రశేఖర్ లకు ఆహ్వానం అందజేశారు. ఆ తర్వాత ఎంపీలు పురందేశ్వరి, సీఎం రమేశ్, లావు శ్రీకృష్ణదేవరాయలు, కేశినేని శివనాథ్ తదితరులను కలిసి ఆహ్వానించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను గుర్తుకు తెచ్చే విధంగా ఈ సంబరాలు జరపడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఈ ఏడాది తరతరాల తెలుగు దనం- తరలివచ్చే యువతరం అనే థీమ్ తో మూడు రోజులపాటు తానా మహాసభలను ఘనంగా నిర్వహించబోతున్నట్లు తానా ప్రతినిధులు వెల్లడించారు.

# ఉచిత పంటల బీమాను రైతుల హక్కుగా అమలు చేశాం: జగన్

మొదటి పేజి తరువాయి



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సోమవారం పరామర్శించారు. ఉదయం వైఎస్సార్ జిల్లా తాతిరెడ్డిపల్లికి జగన్ చేరుకున్నారు. వర్షాలకు దెబ్బతిన్న పంటను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టం వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ హయాంలో పంట బీమాను రైతుల హక్కుగా అమలుచేశామని చెప్పారు. రైతు భరోసా నిధులు క్రమం తప్పకుండా అందించామని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పంట బీమాకు మంగళం పాడారని విమర్శించారు. గత ఏడాదికి చెందిన రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా ఆపేసిందని మండిపడ్డారు. రైతు భరోసా కాదు తాము అధికారంలోకి వచ్చాక రైతుకు రూ.26 వేలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు 26 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. 'కళ్లు మూసుకుంటే ఏడాది గడిచిపోయింది. మళ్లీ కళ్లుమూసుకుని తెరిస్తే మూడేళ్లు గడిచిపోతాయి. రైతు సోదరులకు ఒకటే చెబుతున్నా.. మూడేళ్లు ఓపిక పడితే వచ్చేది మన ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చాక ఇప్పుడు నష్టపోయిడితే వచ్చేది మన ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చాక ఇప్పుడు నష్టపోన ప్రతీ రైతును ఆదుకుంటాం. ఇప్పుడు పెండింగ్ లో పెట్టిన నిధులను విడుదల చేస్తాం. ఇన్ పుట్ సబ్సిడీతో పాటు పంట బీమా, రైతు భరోసా నిధులు అందజేస్తాం' అని జగన్ చెప్పారు. ప్రస్తుతం వైసీపీ ప్రతిపక్షంలో ఉందని గుర్తుచేస్తూ.. అయినప్పటికీ పార్టీ తరపున రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు పంట బీమా డబ్బులు అందించేలా చూస్తామన్నారు. అదేవిధంగా, వైసీపీ తరఫున కూడా ఎంతోకొంత సాయం అందించే ప్రయత్నం చేస్తామని మాజీ సీఎం జగన్ రైతులకు హామీ ఇచ్చారు.

# డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా వార్ ఫిక్స్ చేసిన రేవంత్...

మొదటి పేజి తరువాయి



దక్షిణాది రాష్ట్రాలు నష్టపోయే అవకాశం ఉందని పలువురు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. డీలిమిటేషన్ రగడ .. ప్రతిపక్షాలా డిమాండ్ తాజాగా తమిళనాడు రాష్ట్రంలో డీలిమిటేషన్ కు సంబంధించి జరిగిన జేఏసీ మీటింగ్లో తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కేరళ సీఎం పినరయి విజయన్ తదితరులు పాల్గొని డీలిమిటేషన్ పైన తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. 25 సంవత్సరాల పాటు దీనిని మార్చడానికి వీలు లేదంటూ ప్రధానంగా తమ డిమాండ్ ను వినిపించారు. డీలిమిటేషన్ పై రేవంత్ రెడ్డి స్టాండ్ ఇదే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా డిలిమిటేషన్ పైన తమ నిర్ణయాన్ని వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ ద్వారా లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం కోల్పోతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. లోక్సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని ప్రస్తుతం ఉన్న 24 శాతం నుండి 33% కి పెంచాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలో అసమానతలను సృష్టించడానికి జరుగుతున్న ప్రయత్నం గా దీనిని ఆయన అభివర్ణించారు. డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా అసెంబ్లీలో రేవంత్ రెడ్డి తీర్మానం అన్యాయమైన సరిహద్దుల విభజనను అమలు చేయకుండా బీజేపీని ఆపాలని రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఇదే సమయంలో మరో మారు హైదరాబాద్ వేదికగా జేఏసీ సమావేశాన్ని నిర్వహించడానికి రేవంత్ రెడ్డి రెడీ అయ్యారు. ఈ క్రమంలోనే తాజాగా డీలిమిటేషన్ కు సంబంధించి రేవంత్ రెడ్డి శరవేగంగా దూకుడునిర్ణయాన్ని తీసుకున్నారు.చెన్నైలో జరిగిన భేటీ తర్వాత సీఎం రేవంత్ డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా నేడు అసెంబ్లీలో తీర్మానం చేయనున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు: పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు యాంకర్ శ్యామల శాసనసభలో డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ తీర్మానం ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ప్రవేశపెట్టి దీనిపై వివిధ రాజకీయ పార్టీల అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత దీనిని కేంద్రానికి పంపాలని నిర్ణయించారు. బీజేపీ మినహా మిగిలిన అన్ని రాజకీయ పక్షాలు డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తున్న వేళ రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. దక్షిణాదికి నష్టం చేసి ఉత్తరాది రాష్ట్రాలలో ఎక్కువ సీట్లు పెరిగే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శలు వెల్లువగా మారిన వేళ సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి డీలిమిటేషన్ పైన తమ బలమైన స్టాండ్ ను కేంద్రానికి తెలియజేయనున్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
మంగళవారం -25 -మార్చి-2025

## చేవెళ్లలోని 75వ సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న గుడిసే వాసులకు పట్టాలు ఇప్పించండి

### గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించండి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ నాయకులు..!!

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చేవెళ్ల ( జనం రిపోర్టర్ ) : చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 75వ సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గత రెండు సంవత్సరాల నుండి ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని మంచినీటి సౌకర్యం కరెంటు సౌకర్యం మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించి వారికి ఇండ్ల పట్టాలు వెంటనే ఇప్పించాలని ఈరోజు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి ఏ ఐ కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం అమలు ఎక్కడ ??షేక్. కాలేషా..



పొదిలి ( జనం రిపోర్టర్ ) : ఈరోజు బాపట్ల జిల్లా కలెక్టర్ గారి కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ గారిని కలిసిబాపట్ల జిల్లా రేపల్లె పట్టణం 25 వ వార్డు లో షేక్. సుభాని అనే దివ్యాంగ కుటుంబం మీద జరిగిన దాడి మీద విచారించి దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా వివరాలలోకి వెళితే..బాపట్ల జిల్లా రేపల్లె పట్టణం 25 వ వార్డులో నివాసం ఉంటున్న షేక్. సుభాని తండ్రి. భాష 89% వైకల్యం కలిగిన దివ్యాంగ కుటుంబం మీద గత నెల 17 వ తేదీ సుమారు మధ్యాహ్నం 12 గంటలకు అదే వీధిలో నివాసముంటున్న మునిపల్లి సుబ్బయ్య (అడ్వకేట్) కుటుంబంతో సహా మరికొందరిని ఆటోలో మారణాయుధాలతో వచ్చి ముకుమ్మడిగా దివ్యాంగుడి కుటుంబం మీద విచక్షణ రహితంగా కొట్టి మహిళలను, పిల్లలను కూడా కొట్టడంతో వారు అదే రోజు రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కొరకు చేరటం జరిగింది. కొట్టిన వారు వచ్చి బెదిరించటంతో అక్కడనుండి మరల రాత్రి 9 గంటలకు వారి ఇంటికి వచ్చి తలుపులు వేసుకొని రాత్రంతా భయం భయంగా గడపడం జరిగింది. కొట్టిన వారే వెళ్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం ఎఫ్. ఐ. ఆర్. నమోదు చేయించడం జరిగింది. కొట్టిన వారే వెళ్లి కేసు పెట్టడం పోలీసు వారు విచారించకుండా కేసు నమోదు చేయటం చూస్తుంటే మునిపల్లి సుబ్బయ్య అనే న్యాయవాది ఎంత బలవంతుడో తెలుస్తుంది. బలహీనుడైన సుభాని మరుసటి రోజు వృద్ధుడైన వారి తండ్రి తో పాటు వెళ్లి ఫిర్యాదు చేయగా పేలవమైన సెక్షన్ లతో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయటం చూస్తుంటే చాలా బాధిస్తుంది. దివ్యాంగ కుటుంబం మాకు తెలిపిన వివరాల ప్రకారం తమ దృష్టికి పై విషయాలను తీసుకొస్తున్నాము. సుభాని అనేదివ్యాంగుడు బాపట్ల జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన గారి దృష్టికి దాడి జరిగిన మరుసటిరోజే ఫోన్ ద్వారా విషయాన్ని తెలియపరిచిన నేటికీ చర్యలు లేవు. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని కాపాడాల్సిన అధికారే నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించటం మంచిది కాదు. తమరు విచారించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటూ దివ్యాంగుడైన సుభాని మరియు వృద్ధుడైన వారి తండ్రి షేక్. బాషా గారి కుటుంబానికి రక్షణ కల్పించి వారికి జరిగిన అన్యాయాన్ని మరే కుటుంబానికి జరగకుండా కఠిన చర్యలు తీసుకొని దివ్యాంగుల హక్కుల చట్ట ప్రకారం సుబా నినీ, వృద్ధుడైన వారి తండ్రి షేక్ బాషా వృద్ధుల హక్కుల చట్టం (సీనియర్ సిటిజన్ యాక్ట్) ప్రకారం చర్యలు తీసుకోని విధంగా ఆదేశాలు ఇవ్వగలరని వేడుకుంటున్నాము. దీనితోపాటు పై విషయాలకు సంబంధించిన అన్ని పత్రములు జతపరచామని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో దివ్యాంగ బాధిత కుటుంబం షేక్. సుభాని తండ్రి భాష, సాలెహ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల్లో ప్రభుత్వ చేయూత తో పశు భీమా పథకం..

బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ) : పశువుల్లో ప్రమాదవశాత్తు కానీ వ్యాధి బారిన కానీ పడి మరణిస్తే అట్టి రైతులకు ఆర్థికపరమైన నష్టం కలగ కూడదు అనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం పశు బీమా పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పథకం లో రూ.30,000/- నుండి రూ. ఒక లక్ష వరకు బీమా చేయబడును. ఐతే రైతు బీమా కొరకు చెల్లించ వలసిన ప్రీమియం లో 50% సబ్సిడీ అనగా ప్రభుత్వం భరిస్తుంది. కావున మండలం లోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సింది గా కోరడమైనది. బీమా చేయించుకోవాలి అనుకున్న రైతులు బుక్కరాయ సముద్రం పశు వైద్యశాలలో కానీ కొర్రపాడు పశువైద్య శాల లో కానీ లేదా రైతు సేవ కేంద్రాల్లోని పశు వైద్య సహాయకులు ను కానీ సంప్రదించ వచ్చు. - డా. రత్న కుమార్, సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యశాల బుక్కరాయసముద్రం అలాగే మండలం లో ఈ నెల 1 వ తేదీనుండి 29 వ తేదీ వరకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు అన్ని గ్రామాల్లో మా సిబ్బంది వెళ్లి వేయుచున్నారు. రైతులు అందరూ సహకరించి వారి వారి పశువుల్లో 100% పశువులకు టీకాలు వెయ్యించ వలసింది గా కోరడమైనది

## నార్పలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ కేశవ నాయుడు



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలో గల పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న బాలుర, బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ను ఆర్డిఓ కేశవ నాయుడు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న రూములను ఆర్డీవో క్షుణ్ణంగా పరిశీలన చేసారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవోతో పాటు మండల విద్యాధికారి కిష్టయ్య, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసమూర్తి, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, నాగేష్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాలలో విద్యార్థిని



విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు ఉండరాదని సంబంధిత అధికారులకు ఆర్డీవో సూచించారు. పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి బాలుర ఉన్నత పాఠశాలకు ప్రహరి గోడ లేదనే సమస్యను ప్రధానోపాధ్యాయులు ఆర్డిఓ కి దృష్టికి తీసుకురావడంతో ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే ఈ సమస్యను పరిష్కారం చేపిస్తానని ప్రధానోపాధ్యాయుల వారికి తెలిపారు.

## రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



ఎల్లనూరు ( జనం రిపోర్టర్ ) : గత వైసీపీ పాలనలో రైతులకు పెద్దపీట అనంతపురం వైస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డిఅనంతపురం జిల్లా: యల్లనూరు మండలం నీర్జాంపల్లి గ్రామానికి చెందిన వెంగప్ప, లక్ష్మినారాయణ రైతులు కొతకొచ్చిన పంట అకాల వర్షానికి నెలపాలవడంతో నిన్నటి రోజు మనస్తాపం గురై ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం తెలిసిందే....విషయం తెలుసుకున్న ఆలూరు సాంబ శివారెడ్డి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతులను పరామర్శించారు.మీడియాతో మాట్లాడుతూ....గత వైసిపి పాలనలో రైతులను ప్రభుత్వం ఆదుకుంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కనీసం రైతులను పట్టించుకున్న పాపాన లేదు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతులు లక్షలు పెట్టుబడితో 20 ఎకరాల్లో పంట వేస్తే అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేలమట్టం కావడంతో ఆవేదనతో ఆత్మహత్యాయత్నం చేసుకుంటే కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు సచివాలయాల్లో ఆర్బికేలను ఏర్పాటు చేసి రైతన్నలకు కష్టాలు వస్తే వెంటనే అధికారులు వెళ్లి ఎప్పటికప్పుడు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించి పదిరోజుల వ్యవధిలోనే పంట నష్టం పరిహారం అందించాం.ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతన్నల కష్టాలను తీర్చకుండా గాలికి వదిలేసింది. రైతులకు భరోసా ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందింది. ఇప్పటికైనా కూటం ప్రభుత్వం రైతులను ఆదుకొని నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మాటలు చెప్పకుండా వారికి జరిగిన పంట నష్టానికి వారం రోజుల్లో పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇప్పుడు ఆదుకుంటే రాబోయే రోజుల్లో రైతన్నలు ఇలాంటి ఆత్మహత్యాయత్నాలకు పాల్పడకుండా ఉంటారు.

## నార్పల లో పి 4 సర్వే పై గ్రామసభ




నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలో గల మేజర్ పంచాయతీ కార్యాలయము నందు పి 4 సర్వేకు సంబంధించిన గ్రామ సభను సర్పంచ్ మన్నీల సుప్రియ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి శ్యామల ఆధ్వర్యంలో నిర్వహించారు. పి 4 సర్వే అంటే ఏమిటో, దీని ముఖ్య ఉద్దేశ్యం ఏమిటో ఈ ఓ ఆర్ డి శైలజ రాణి, గ్రామ సచివాలయ కార్యదర్శి పరశురాం గ్రామ సభకు హాజరైన గ్రామ ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. 20 శాతము మంది దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నవారిని గుర్తించడమే పి 4 సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. పి 4 సర్వే చేస్తే పెన్షన్ కట్ అవ్వదు పి 4 సర్వే



చేస్తే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా పెన్షన్ తీసివేస్తారేమో అనే అనుమానం ప్రజల మనసులో బాగా నాటుకపోయిందని గ్రామ సచివాలయ సెక్రటరీ పరుశురాం తెలిపారు. వాస్తవానికి పి 4 సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరియు పెన్షన్ ను తీసివేయటం కుదరదని, ఈ సర్వే కి పెన్షన్ కి ఏ మాత్రం సంబంధం లేదని తెలిపారు. అపోహలను ఎవరూ నమ్మకండి అని అధికారులు గ్రామ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలోసర్పంచ్ మన్నీల సుప్రియ, పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఈ ఓ ఆర్ డి శైలజారాణి, గ్రామ సచివాలయాల సెక్రటరీలు పరశురాం, శ్రీనివాసులు, చరణ్, గ్రామ సచివాలయాల వెల్ఫేర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఉప సర్పంచ్ గవ్వల శ్రీరాములు, వార్డ్ మెంబర్ కొత్తమిది నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో ఉన్నటువంటి నాయకులకు పాలాభిషేకం



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : ముఖ్యమంత్రి కి డిప్యూటీ ముఖ్యమంత్రి నారా లోకేష్ కి పాలాభిషేకం చేయడం జరిగిందిపెదకాకాని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల నాయి బ్రాహ్మణ జిల్లా నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో మన ప్రియతమా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చినటువంటి పథకాల గురించి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఫెడరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం నాయి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఫెడరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషయ్య జిల్లా నాయకులు నాదెల వెంకటేశ్వర్లు కొమ్మూరు మల్లికార్జున నాదశ్వర బృందం మున్నంగి బాజీరావు మండల నాయకులు కాకాని సుబ్బారావు కాకాని చిన్ని అద్దంకి రవి కాకాని సదాశివరావు జిడుగు శేఖర్ కొమ్మూరి వెంకట్రావు కాకాని భాస్కర రావు పల్లికోన కోటేశ్వరావు కొండూరు వెంకట్రావు వీరందరూ కూడా విలేకరుల సమావేశంలో పాల్గొనడం జరిగినది వీరందరూ కూడా పాల్గొని చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పవన్ కళ్యాణ్ కి నారా లోకేష్ కి పాలాభిషేకం ఘనంగా చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సహకారంతో,ఎన్టిపిసి సంస్థ రోహిణి ఫౌండేషన్, అంతర్గాం ఎస్సై వెంకట్ సంయుక్తంగా హెల్త్ క్యాంపు నిర్వహణ...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామం లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, గ్రామ ప్రజల సంక్షేమం కోసం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో, ఎన్టిపిసి యాజమాన్యం అంతర్గం మండల పోలీసు శాఖ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట్ సార్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు సంయుక్తంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక వైద్య బృందం గ్రామ ప్రజలకు, పలు వైద్య పరీక్షలు చేసి ఉచిత మెడిసిన్ అందజేయడం జరిగినది. వైద్య పరీక్షలో పాల్గొన్న గ్రామ ప్రజలంతా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సహకారం పట్ల ఎన్టిపిసి యాజమాన్య సంస్థ, పోలీసు శాఖ ఎస్సై వెంకట్ ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపు ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉన్నదని,మా ప్రజలందరి పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని హర్షం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్, గ్రామ అధ్యక్షులు మర్రి రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంతెన మహేందర్, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, మారాపెల్లి నరసింహారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పవన్, సామల శ్రీనివాస్, గెల్లు కుమార్, కొల్లూరి సత్యనారాయణ, అడ్లూరి బాణయ్య, సున్నం కనుకయ్య, ఐలవేణి భీమయ్య, మెరుగు రవి, సామల రాయమల్లు, పూదరి స్వామి, రాయిల్ల శ్రీనివాస్, జిట్టావేణి కుమార్, ఐలవేణి సంతు, రాయిల్ల లక్ష్మణ్, ఉప్పులేటి సాయి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చేతులు మీదుగా బాధితులకు బాసటగా సీఎం రిలీఫ్ ఫండ్.

### 22 మంది లబ్ధిదారులకు రూ. 19.30 లక్షల చెక్కులు పంపిణీ



రాజవొమ్మంగి,రంపచోడవరం ( జనం రిపోర్టర్ ) : :అల్లూరి జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి విడుదలైన చెక్కులను సోమవారం బాధితులకు ఎమ్మెల్యే మిరియాల శిరీషా విజయభాస్కర్ చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య ఖర్చులు నిమిత్తం బాధితులకు అందించే సాయం అత్యంత విలువైనదని ఆమె అన్నారు.రంపచోడవరం నియోజకవర్గంలో ఇదివరకు ఎక్కువగా బాధితులు సీఎం సహాయ నిధిని పొందినట్లు లేదని,ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ఇప్పటివరకు 30 మంది లబ్ధిదారులకు 35 లక్షల రూపాయలు అందించినట్టు ఆమె వెల్లడించారు రంపచోడవరం నియోజకవర్గంలో రాజవొమ్మంగి,దేవీపట్నం, రంపచోడవరం,చింతూరు, ఎటపాక, వీఆర్ పురం,కూనవరం మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు 19.30 లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగిందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్, పలు మండలాల పార్టీ మండలాల అధ్యక్షులతో పాటు,పాము అర్జున్,పల్లాల వెంకటరమణారెడ్డి,కారం సురేష్ బాబు,మర్రిశెట్ల వెంకటేశ్వరరావు,గురుకు శేష కుమార్,జర్తా వెంకటరమణారెడ్డి,పెంటపాటి అనంత మోహన్,అడబాల బాపిరాజు,వై నిరంజనీ దేవి,గణజాల తాతారావు,షేక్ సుభాని,బి శెట్టి అప్పాజీ, కిలారి వెంకన్న,రాంబాబు,సన్యాసి రెడ్డి,శ్రీనివాస్ చౌదరి, అబ్బులు,మాగాపు బాబురావు,పండు,ఆదినారాయణ,వీరబాబు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు, చిన్నారుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు చర్యలు కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : కలెక్టర్ ప్రగణం లో ఏర్పాటుచేసిన చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గదిని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సోమవారం ప్రారంభించారు. ఏదైనా పనుల నిమిత్తం కలెక్టరేట్ కు వచ్చే మహిళలకు ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుందని చెప్పారు. మహిళలు పని ప్రదేశాలలో చిన్న బిడ్డలకు తల్లులు పాలిచ్చు గది తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. మహిళలు, చిన్నారుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ,




ప్రైవేటు రంగాలు, ఇతర పని ప్రాంతాలలోనూ ఇలాంటి గదులు ఏర్పాటు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ డి.రాధా మాధవి, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, సిడిపివోలు, డి సి పి ఓ పురుషోత్తం, అంగనవాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ వారి చలివేంద్రాన్ని ప్రారంభించిన నరేంద్ర వర్మ రాజు




జనం రిపోర్టర్-బాపట్ల జిల్లా:-బాపట్ల పట్టణంలో అంబేద్కర్ సెంటర్లో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మందపాటి ఆంద్రేయ, బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, సెక్రటరీ బత్తుల సురేష్, కోశాధికారి బుర్ర ఆంజనేయులు, మరియు ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి, ఉత్పద కత పెంచే దిశగా ఓ సి 5 ని తనిఖీ చేసిన డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 24.సోమవారం డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ ఓసి-5 ని తనిఖీ చేసారు, ఉత్పత్తి, ఉత్పద కత పెంచే దిశగా తీసుకుంటున్న చర్యలను సమీక్షించి తగు సూచనలు చేశారు.షావేల్ యొక్క పని స్థలాలు తనిఖీ చేసారు, ఎండాకాలంలో తీసుకుంటున్న జాగ్రత్తలు తెలుసుకొని,గ్యాలరీలలో ఫైర్ ఆపడానికి తీసుకుంటున్న చర్యలు సమీక్షించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఆర్జి- 1 లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ప్రాజెక్టు మేనేజర్ అనిల్ గబలే, సేఫ్టీ ఆఫీసర్ పొనుగోటి శ్రీనివాస్, సర్వేయర్ దీటి చంద్రమౌళి పాల్గొన్నారు.

## నేనున్నాను మీ సమస్య నాతో చెప్పండి ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు





జనం రిపోర్టర్ - బాపట్ల జిల్లా:-బాపట్ల పట్టణం రైలుపేట 5వ వార్డులో మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు పర్యటనలో నిరుపేద అయిన కొత్తగర్ల నాగరత్తమ్మ మంచి నీటి సమస్యపై తీవ్ర ఇబ్బంది పడుతున్నానని ఎమ్మెల్యే వద్ద విన్నవించగా వెను వెంటనే మంచినీటి కుళాయి నిమిత్తం మున్సిపాలిటీ వారికి చెల్లించాల్సిన రుసుమును ఎమ్మెల్యే తన సొంత నిధులు చెల్లించి తక్షణమే వారికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగర్ల నాగరత్తమ్మ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కి ధన్యవాదాలు తెలియజేశారు.

## కార్మికుల కృషి వల్లే వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాధించాం, కార్మికులపై అధికారుల వివక్ష తగదు...!

### సింగరేణి భవిష్యత్ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టియుసి ఎల్లప్పుడూ పోరాటం చేస్తుంది....

### ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 24. రామగుండం-1 ఏరియాలోని జీడీకే ఓసీ-5 గేట్ వద్ద నిర్వహించిన కార్మికుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్,ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, వేలాది కుటుంబాల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా అడ్డుకోవడమే కాకుండా, బినామీలకు బొగ్గు గనులను అప్పగించడంలో గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వమే ప్రధాన కారణమని విమర్శించారు. అప్పుడు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా, ఇప్పుడు అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు.సింగరేణి లోని 25,000 కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడలేని విధంగా రూ.5,000 లాభాల వాటా ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సాధ్యమైందని, అలాగే పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని కలిసి సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంలో ప్రభుత్వ హస్తక్షేపం అవసరమని, విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు.అనంతరం మేనేజర్ గబేలా తో పలు అంశాలపై చర్చించారు. సింగరేణి భవిష్యత్ అభివృద్ధి కోసం:-800 మెగావాట్ల అదనపు థర్మల్ విద్యుత్ కేంద్రం త్వరలో ప్రారంభం,మెటల్ మైనింగ్, సోలార్ విద్యుత్, విండ్ పవర్ లాంటి కొత్త రంగాల్లో విస్తరణ,కార్మిక సంక్షేమం కోసం హౌసింగ్, మెడికల్ బోర్డు సమస్యల పరిష్కారం, అలవెన్స్ పై ఐటీ మాఫీపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు దాస్,ఆర్ జి -2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జాయింట్ జనరల్ సెక్రటరీ గంధ్ర దామోదర్, గడ్డం కృష్ణ, దశరథం, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సమ్మయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జనగామ శ్రీనివాస్, బేబీ శ్రీనివాస్, మండ రమేష్, పుట్ట రమేష్, బ్రాంచ్ సెక్రటరీలు గుండేటి శ్రీనివాస్, తాటికొండ ఆంజనేయులు, ఎదులాపురం శ్రీనివాస్, పిట్ సెక్రటరీ ఆంజనేయులు, సంపత్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షల రూపాయల జీవనోపాది సబ్సిడీ రుణాలను పంపిణీ

### బాపట్ల శాసనసభ్యులు వేగేశ న నరేంద్ర వర్మ చేతుల మీదుగా పీ ఎం అజయ్ ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం



జనం రిపోర్టర్ బాపట్ల జిల్లా:-కర్లపాలెం మండలం స్థానిక పంచాయతీ ఆఫీస్ నందు జరిగిన గ్రామసభలో స్థానిక బాపట్ల శాసనసభ్యులు వేగేశ న నరేంద్ర వర్మ చేతుల మీదుగా (పీఎం అజయ్,) ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం ద్వారా 5 లక్షల రూపాయల జీవనోపాది సబ్సిడీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి వారు మాట్లాడుతూ ఏపీ షెడ్యూల్ కాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన (%పీఎంఅజయ్%) పథకం ప్రభుత్వ అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన మహిళా సంఘాల్లోని ఎస్సీ కుటుంబాలకు జీవనోపాధిని మెరుగుపరిచి కుటుంబఆదాయం నెలకు 10,000 మించే విధంగా ప్రోత్స హించి ప్రతి మహిళా లక్షాధికారిని చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన ధ్యేయమని ఈ పథకం 50% సబ్సిడీ ద్వారా చిల్లర కొట్టు నిమిత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఇందులో 50000 ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ 40,000 రాష్ట్రీయ పేదరిక నిర్మూలన సంస్థ నుండి ఉన్నతి నుండి రుణం గాను 10000 లబ్దిదారినిమార్జిన్ మనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని వివరించారు. వీరిని రుణంతో సరిపెట్టుకోకుండా వీరు తయారు చేసిన వస్తువులను ఓఎన్డిసి యాప్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకునే విధంగా ప్రభుత్వం మల్టీ మిలియన్ కంపెనీలతో మహిళా దినోత్సవం రోజు అగ్రిమెంట్ చేసుకుందని ప్రతి మహిళను పారిశ్రామికముగా వ్యాపార రంగాల్లో ముందుండే విధంగా చూడటమే లక్ష్యంగా అనేక శిక్షణలు రుణ వసతులు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల నుండి పుచ్చుకొని లక్షాధికారికావాలనే ప్రభుత్వకల నిజం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో. జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,కర్లపాలెం మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, పార్లమెంటు బూత్ నెంబర్ నక్కల వెంకటస్వామి రామరాజు, చిలక సురేంద్ర గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ ఏ .పి.ఎం శ్రీనివాసరెడ్డి సీసీలు శివ కోటేశ్వరావు రాఘవ వివో ఎల్ శాలిని శ్రీలక్ష్మి మేరికముల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమిప్రభుత్వం ఇచ్చినవాగ్దానాలను తక్షణమే అమలు చేయాలి

### హామీలు అమలు చేయకపోతే ఉద్యమాలు తప్పవు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శిసి జాఫర్








శింగనమల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొమ్మిదవ మండల మహాసభ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి, జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి లు హాజరయ్యారు, ముందుగా రామాలయం దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, లు జెండాను ఆవిష్కరించారు. అనంతరం 300మందితోర్యాలీగా వెళ్లి వాసవి కళ్యాణమండపంలో మహసభ నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టి ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న మితవాద మతోన్మాద కార్పొరేట్ శక్తుల విధానాలను నిరంతరం కమ్యూనిస్టులుగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనుకూల సిద్ధాంతాన్ని నరేంద్ర మోడీ మరింత ముందుకు తీసుకుపోయేందుకు పావులు కదుపుతోందని, దేశంలో ప్రాంతాల మధ్య మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ విద్వేషాలను రెచ్చగొడుతోందన్నారు, నరేంద్ర మోడీ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా రాష్ట్రాల హక్కులను హరింప చేస్తోందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే వారిపై నక్సలైట్ అనే ముద్ర వేస్తూ ప్రజాస్వామిక విలువలను అణచివేస్తోందన్నారు. దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పెట్టేందుకు వారికి అనుకూలమైన చట్టాలను తీసుకొస్తోందని, దేశంలో వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని, రైతుల ఆశయాలను రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల అప్పులు పెరిగి పంటలకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దేశంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతోందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మాటలు అడియాశలై ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతున్నారని, కార్పొరేట్ శక్తులకు నరేంద్ర మోడీ ఊడిగం చేస్తున్నారని,కార్పొరేట్ శక్తుల దౌర్భాగ్య పరిస్థితుల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు, మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలన్నారు. అందుకోసం మార్చి 23వ తేదీ నుండి అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చామన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ! గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామన్న వాగ్దానాలు ఆవిరై పోయాయని, అవి కూడా స్మశానాల్లో ఊరికి దూరంగా, అణువు గాని చోట ప్లాట్లు కేటాయించడం వల్ల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మొగ్గు చూప లేదన్నారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం కావస్తున్నా ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఏఒక్కటి కూడా అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు, మేము అధికారంలోకి రాగానే పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు స్థలం కేటాయించి ఒక్కో ఇంటికి 4 లక్షల రూపాయలు అందించి ఇసుక సిమెంటు ఇనుము ఉచితంగా పంపిణీ చేస్తామన్న వాగ్దానాలు ఏమయ్యాయని నిలదీశారు, సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చిన పాపాన పోలేదన్నారు, ఎన్నికల ముందు ప్రజలను నాడి పట్టుకొని, ప్రజలను మోసం చేసి వాగ్దానాలకు ప్రలోభ పెట్టి ఓట్లు దండుకొని పీఠం దక్కించుకొని సంవత్సరం పూర్తి అవుతున్నా ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని, ఇవి మోసపూరిత వాగ్దానాలు తప్ప మరొకటి కాదన్నారు, హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని హామీలు అమలు చేయకపోతే కమ్యూనిస్టులుగా మెడలు వంచైనా హామీలు అమలుకు ఉద్యమాలకు సంసిద్ధంగా ఉన్నామన్నారు, సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు, అకాల వర్షాల వల్ల రైతులు పెట్టిన పంటలు పూర్తిగా నేలకొరిగి రైతులు లబోదిబోమంటుంటే రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం దుర్మార్గమన్నారు, రైతులు కూలీలు నిత్యం కరువుతో అల్లాడుతుంటే, వారి యోగక్షేమాలు ప్రభుత్వాలకు పాలకులకు పట్టవా? అని నిలదీశారు, అనంతరం సిపిఐ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. సిపిఐ నూతన మండల కార్యదర్శిగా మధు యాదవ్ సహాయ కార్యదర్శులుగా నేసే మధు, చికెన్ భాషా లను, కౌన్సిల్ సభ్యులుగా 31మందిని ,కార్యవర్గ సభ్యులుగా 11 మందిని ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో, ఏ ఏ ఏ ఐ వై ఎఫ్ ,జిల్లా నాయకులు శ్రీనివాస్ చౌదరి రైతు సంఘం నాయకులు లలితమ్మ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, ఓబుళపతి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బయన్న, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, రామ సుబ్బారెడ్డి, రూప్లో నాయక్ జయరాం నాయక్ ఆదినారాయణ సుంకన్న రామాంజనేయులు నారాయణస్వామి ప్రభాకర గంగాధర విజయ్ కమలమ్మ లక్ష్మక్క దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐ లుగా పదోన్నతి.... పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది...

### పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా...




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 24. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ, ఏఎస్ఐ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా వారి కార్యాలయంలో అభినందించి,వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ, ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల పట్టణం రైలుపేట 5వ వార్డులో కాలి నడకన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

### మన వార్డు మన ఎమ్మెల్యే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.



జనం రిపోర్టర్ - బాపట్ల జిల్లా:-బాపట్ల పట్టణం రైలుపేట 5వ వార్డులో కాలి నడకన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి వివిధ సమస్యలు



తెలియజేశారు తక్షణమే సమస్యల పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండపాటి అంజయ్య, మరియు వివిధ అధికారులు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది మాసాల కాలంలో నందిగామ మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధినే ఈ రోజు మీ ముందు ఉంచాం.

### కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం.

### : ఏపీ ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




**జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,మార్చ్ 24: నందిగామ పట్టణం బాబు జగజీవన్ రామ్ హాల్ నందు సోమవారం నాడు జరిగిన నందిగామ మునిసిపల్ బడ్జెట్ సమావేశమునకు మునిసిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమీషనర్ రమణబాబు, కూటమి కౌన్సిలర్లతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ , ఎమ్మెల్యే తంగిరాల**




**సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.2025 -26 సంవత్సరానికి మున్సిపల్ ఆదాయం 12 కోట్ల 84 లక్షలు గా చూపించారు. సాధారణ ఖర్చులు 12 కోట్ల ఐదులక్షలగా పేర్కొనగా మిగులు మొత్తం 79 లక్షల రూపాయలుగా చూపిస్తూ బడ్జెట్ ను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతోపాటు 2024- 25 సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలను కౌన్సిల్లో పెట్టగా సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే, తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ పట్టణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలలోనే ఐదు కోట్ల రూపాయల కేటాయించామన్నారు. ఈ నిధులతో సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మించినట్లు చెప్పారు. దీంతోపాటు తాగునీటి సమస్యకు నిధులు కేటాయించగా చాలావరకు పనులు జరిగాయని చెప్పారు. పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.నందిగామకు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శాశ్వతం మంచినీటి పథకానికి 86 కోట్ల రూపాయలు మంజూరయ్యా అని తెలిపారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఈ పనులు ప్రారంభించకపోవడం వలన పథకం రద్దయిందని తెలిపారు. తిరిగి కుటమి ప్రభుత్వం రాగానే 89 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపగా వెంటనే ఆమోదించారని తెలిపారు. 2028 కల్లా శాశ్వత మంచినీటి పథకాన్ని పూర్తి చేసి కృష్ణానది నీటిని నందిగామ లో ప్రతి ఇంటికి సరఫరా చేస్తామని చెప్పారు. చేసిన అభివృద్ధి పనులపై ఆయా వార్డులో ఫ్లెక్సీలు ద్వారా డిస్ప్లే చేస్తామన్నారు.**

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

మంగళవారం -25 -మార్చి-2025

## : క్షయ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి..

: క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం..

: క్షయ వ్యాధిగ్రస్తులకు చికిత్సతో పాటు పౌష్టికాహారం అందిద్దాం..

: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ( జనం రిపోర్టర్ ): క్షయ వ్యాధి నివారణపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని అందించి జిల్లాను క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ కోరారు.ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణ అవగాహన పై రూపొందించిన వాల్ పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆవిష్కరించి, జిల్లాలో టిబి ముక్తి పంథకం ద్వారా గుర్తించిన పంచాయతీలకు ప్రసంశా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ పట్ల ప్రజలలో మరింత పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను చ్కెతన్యవంతులను చేయాలన్నారు. వైద్య అధికారులు సిబ్బంది ప్రతి గ్రామంలోను ప్రర్యటించి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. వ్యాధిగ్రస్తులకు మెరుగైన చికిత్సను అందించడంతో పాటు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని పంపిణీ చేయాలన్నారు. రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో నిర్వహించే వైద్య పరీక్షలలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తే సంబంధిత రోగుల సమాచారాన్ని తప్పనిసరిగా జిల్లా క్షయ నివారణ అధికారిని దృష్టికి తీసుకువచ్చేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని, సమాచారం అందించడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. క్షయ సమూలంగా నివారించేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. జిల్లాలో 48 నిక్షయ్ మిత్రల ద్వారా సుమారు 2,500 మందికి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వ పరంగా చికిత్సను నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు ప్రతి నెల 1000 రూపాయలను ఆర్థిక సహాయం కింద అందిస్తున్నామన్నారు. టెస్ట్ ట్రేస్ ట్రీట్ ( పరీక్షించి, కనుగోను, చికిత్స అందించు) సూత్రాన్ని అనుసరించి క్షయ వ్యాధి నివారణకు వైద్యాధికారులు సిబ్బంది కృషి చేయాలన్నారు. జిల్లాలో క్షయ వ్యాధి లేని గ్రామాలుగా నందిగామ మండలం తొర్రగుడిపాడు, వత్సవాయి మండలం ఇందుగపల్లి, జి కొండూరు మండలం చిన నందిగామ, చంద్రలపాడు మండలం ఏటూరు గ్రామాలను గుర్తించడం జరిగిందని ఈ ఏడాది ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, నందిగామ మండలం పల్లగిరి గ్రామ పంచాయతీలు ఎంపిక కావటం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామపంచాయతీ అధికారులు, వైద్యాధికారులు సమిష్టి కృషితో వ్యాధి నివారణలో ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ తెలిపారు. వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో డిఆర్‌వో యం. లక్ష్మీనరసింహం, జిల్లా క్షయ నివారణ అధికారి డా.జె. ఉషారాణి, డియంహెచ్‌వో డా. యం సుహాసిని, డియంవో డా. మోతిబాబు, డిప్యూటి ఆర్‌యంవో డా.శోభారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. (డిఐపిఆర్‌వో ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ వారిచే జారీ చేయడమైనది)

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ.



జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,మార్చి 24 :నందిగామ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా పదో తరగతి పరీక్షల నిర్వహణకు, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి ఉష్ణోగ్రతలు నేపథ్యంలో తాగునీటితో పాటు వైద్య శిబిరాన్ని పరిశీలించారు.

## మతిస్థిమితం లేని యువకుడిని వాళ్ళ కుటుంబానికి అప్పజెప్పిన ముదిగొండ వినయ్ కుమార్

గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.



ఎటపాక ( జనం రిపోర్టర్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలంలోని నెల్లిపాక కు చెందిన సుపరిచితుడు ఎక్కడ ఆపద ఉన్న అక్కడ నేనుంటానంటూ ఈ సమాజానికి నా వంతు చేయగలిగింది నేను చేస్తానంటూ మంచి స్వభావం కలిగిన ముదిగొండ వినయ్ కుమార్ లక్ష్మీపురం అటవీ ప్రాంతం గుండా ప్రయాణిస్తున్న సమయంలో ఒక మతిస్థిమితం లేని యువకుడు నడిచి వస్తుండగా అతన్ని ఆపి పలకరించి ఎక్కడ మీది అని అడగగా మాది తిరుమల నేను భద్రాచలం రామయ్య దర్శనానికి వచ్చి తప్పిపోయాను అని చెప్పగా నీ దగ్గర ఫోన్ ఏమైనా ఉందా అని అడిగి ఫోన్ తీసుకొని వాళ్ళ అమ్మగారికి ఫోన్ చేయడం జరిగింది . వాళ్ళ అమ్మగారు మరియు వాళ్ళ అన్నయ్య వీడియో కాల్ ద్వారా మాట్లాడి అతను మా తమ్ముడే నేను ఇప్పుడే బయలుదేరుతున్నాను అని చెప్పి బయలుదేరి తెల్లవారేసరికి భద్రాచలం చేరుకున్న వాళ్ళ బ్రదర్ ముని ప్రసాద్ వినాయక ఫోన్ చేసి భద్రాచలం నేను వచ్చాను అని చెప్పగా అక్కడ అంబేద్కర్ సెంటర్లో మా అన్న జీవి రామిరెడ్డి సిటీ స్టైల్ జిమ్ సెంటర్ ఉన్నది అక్కడ ఉండు నేను మీ తమ్ముడిని తీసుకొని వస్తానని చెప్పి తీసుకొని వచ్చి స్థానిక సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు వాళ్ల బ్రదర్ ను అప్పగించడం జరిగింది. మతిస్థిమితం లేని యువకుడి పేరు బద్రి ముని దిలీప్ కుమార్, తండ్రి పేరు ముని కుమార్, తల్లి పేరు, అమ్ములు రాణి, వాళ్ల బ్రదర్ పేరు ముని ప్రసాద్ వీళ్లు తిరుమల పైన డోర్ నెంబర్ 500 బాలాజీ నగర్ తిరుమలలో నివాసం ఉంటున్నారు కాగా వీరి షాప్ నెంబర్ కూడా పిఎసి 2 లో 3,4,11 షాపులు కూడా కలవని తెలిపారు. కాగా వినయ్ కుమార్ చేసిన మంచి పనికి స్థానిక ప్రజలందరూ కూడా ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## : ప్రపంచ క్షయ వ్యాధి నివారణదినోత్సవము




జనం రిపోర్టర్ - బాపట్ల జిల్లా:-ప్రపంచ క్షయ వ్యాధి నివారణదినోత్సవము సోమవారము మార్చి 24 -2025 ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ పాల్గొని ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పాత బస్టాండ్ లో మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఆమె క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ఎన్జీవో హెూం లో సభ నిర్వహించి వరల్డ్ టీబీ దినోత్సవం సందర్భంగా జిల్లావైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి బెస్ట్



ఎంప్లాయ్ కింద ఎంపికైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ ఆహార పొట్లాలు అందించారు. ఈ ర్యాలీలో ఎన్ టి ఈ పి స్టాఫ్, ఎన్జీవోస్, సుశీల, పి ఎస్ కే.నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, ఎన్సీసీ, మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు,అధికారి మహమ్మద్ సాదిక్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రంను ప్రారంభించిన ఎంపీడీవో భాస్కర్




సింగనమల మండల ( జనం రిపోర్టర్ ) : కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో చలివేంద్రంను ఎంపీడీవో భాస్కర్ కార్యదర్శి లీలారాణి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## : "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్

సమస్యలు వెల్లబుచ్చుకున్న 48 మంది అర్జీ దారులు అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలిజిల్లా ఎస్పీ తుషార్ డూడి



జనం రిపోర్టర్-బాపట్ల జిల్లా:-అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. మార్చి 24 న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 48 మంది అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## : గడ్డ పోతారం మున్సిపల్ కమిషనర్

జైత్రం నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది



జిన్నారం ( జనం రిపోర్టర్ ): జిన్నారం మండలం గడ్డ పోతారం మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది జిన్నారం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూగ్రామ సమస్యలపై కొద్దిసేపు వారికి వివరించి చర్చించడం చెప్పడం జరిగింది, గడ్డపోతారం మున్సిపాలిటీలో ఉన్నటువంటి నాలుగు మున్సిపాలిటీ గ్రామంలో సిసి కెమెరాలు పనిచేయక చాలా నెలలు గడుస్తుంది, మరియు వీధిలైట్లు సక్రమంగా పనిచేయడం లేదు, ఇది ఎండాకాలం కావడంతో గ్రామాలలో వాటర్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అవసరమనుకుంటే వాటర్ ట్యాంకర్ల ద్వారా పంపిణీ చేయాలని కోరారు గ్రామల పై ఎప్పటికప్పుడు సిబ్బందికి చెబుతూ తోడుగా నిలవాలని కోరారు, మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడనైనా అనుమతులు

## తెలంగాణలో ఎన్డీయే... ఎంట్రీ...



స్టేట్ బ్యూరో,హైదరాబాద్, మార్చి 24:(జనం రిపోర్టర్) :పాత నినాదాన్ని తెరపైకి తీసుకొస్తున్నారా? మళ్లీ చంద్రబాబు పేరు ప్రస్తావించడం దేనికి సంకేతం? తెలంగాణలో ఎన్డీఏ కూటమి బలపడుతుందని ఆయన భావిస్తున్నారా? ఏపీలో చంద్రబాబు గెలుపునకు కూటమి కారణమని ఆయన ఎందుకు అన్నారు? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఏదైనా వ్యూహం లేకుండా కెసిఆర్ అలా మాట్లాడరు. పైగా తెలంగాణలో చంద్రబాబు రాజకీయం చేయడం లేదు. అటువంటి చంద్రబాబు ప్రస్తావన కెసిఆర్ తీసుకొచ్చారంటే తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం మాత్రం ఉంది. తాను ఒంటరిగా అధికారంలోకి వస్తానని చెప్పారు. అదే సమయంలో చంద్రబాబు కూటమి కట్టడం ద్వారా అధికారంలోకి వచ్చారని చెప్పారు. దీని వెనకే అసలు అనుమానం కలుగుతోంది. కెసిఆర్ పదేపదే చంద్రబాబు ప్రస్తావన ఎందుకు తీసుకొస్తున్నారు అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. తెలంగాణలో చంద్రబాబు రాజకీయాలు చేయడం లేదు. కనీసం తన పార్టీ అధ్యక్షుడిని కూడా నియమించలేదు. మరి ఎందుకు కేసీఆర్ చంద్రబాబు జపం చేస్తున్నారు? ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న కూడా ఇదే. అయితే కెసిఆర్ లో ఒక భయం కనిపిస్తోంది. తెలంగాణలోనూ ఎన్డీఏ యాక్టివ్ అవుతుందన్న ఆందోళన ఆయనలో ఉంది. ఏపీలో కూటమి ప్రస్తావన తీసుకొచ్చారు అంటే.. రేపు తెలంగాణలో అదే కూటమి వస్తే తన పరిస్థితి ఏంటనేది ఆయన ఆందోళనగా తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో ఎన్డీఏ కూటమి ఏర్పడుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే ఈ కూటమిలోకి కెసిఆర్ ఎంట్రీ ఉండదు. దానికి కారణం చంద్రబాబు. అందుకే ఆయన ఒక గట్టు కట్టుకుంటున్నారు. ముందుగానే కారణాలను అన్వేషిస్తున్నారు.కెసిఆర్ ది ఉద్యమ పార్టీ. తెలంగాణఉద్యమం ఆ పార్టీకి రక్షణ కవచంలా పనిచేసింది. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల మద్దతు ఆ పార్టీకి ఉండేది. అయితే స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత.. కెసిఆర్ పాలన చూసిన తర్వాత తెలంగాణ ఓటర్ల ప్రాధాన్యతలు మారిపోయాయి. ఫలితంగా బిఆర్ఎస్ ఓటు బ్యాంకు తగ్గిపోతూ వచ్చింది. చివరకు పార్లమెంట్ ఎన్నికల నాటికి అది డిపాజిట్లు కోల్పోయే పరిస్థితికి చేరింది. బలంగా ఉన్నారనుకున్న ఉత్తర తెలంగాణలో దారుణ పరిస్థితి ఎదురయింది. బలంగా లేని దక్షిణ తెలంగాణలో పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇలాంటి సమయంలో ఎన్డీఏ కూటమి ఏర్పడితే మాత్రం ఆ రెండు ప్రాంతాల్లో పట్టు సాధించడం ఖాయం. కెసిఆర్ లో కూడా అదే భయం కనిపిస్తోంది. దానిని గుర్తించి కెసిఆర్ చంద్రబాబు పేరు పదేపదే ప్రస్తావిస్తున్నట్లు తెలుస్తోంది.తాను ఒంటరిగా పోటీ చేసి అధికారంలోకి వస్తానని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీని అలెర్ట్ చేశారు. ఏపీలో ఎన్డీఏ కూటమి సక్సెస్ అయింది. తెలంగాణలోకి ఎంట్రీ ఇస్తే కాంగ్రెస్ పార్టీతో జత కలిసేందుకు చంద్రబాబు హింట్ ఇచ్చినట్లు అయింది. ఇప్పటికే చెన్నై వేదికగా డీ లిమిటేషన్ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీతో పాలుపంచుకున్నారు కేటీఆర్. తద్వారా వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని ఒక ఆప్షన్ గా ఎంచుకున్నారు. సో ఆడవారి మాటలకు అర్థాలు వేరులే అన్నట్టు.. కెసిఆర్ చంద్రబాబుపై కామెంట్స్ కూడా అలానే ఉన్నాయి.

## దొన రామేశ్వరునికి ప్రత్యేక పూజలు



సింగనమల మండలం (జనం రిపోర్టర్) :చిన్నజలలాపురం లో వెలిసిన శ్రీ దొన రామేశ్వర స్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు శ్రీ సుబ్బరంగ స్వామి వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ రుద్రాభిషేకంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదములు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## కార్మికునికి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్



కుత్బుల్లాపూర్(జనం రిపోర్టర్) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "ప్రెస్ టు ఫ్రాం ప్రైవేట్ లిమిటెడ్" లో ఎండి. రహీం అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రెస్ టు ఫ్రమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మానేయడం జరిగింది... ఎండి రహీం అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ ఓనర్ ఎండి సతీష్ ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ ఓనర్ ఎండి. సతీష్, తో పలుమార్లు చర్చించి కార్మికునికి ఎండి. రహీం కు రావలసిన గ్రాడ్యుయేట్ 50,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది...కార్మికుడు ఎంబి రహీం, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

భాదిత కుటుంభానికి దశదినకర్మలకు 15,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



స్టేట్ బ్యూరో, హైదరాబాద్, (జనం రిపోర్టర్) :రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పెద్దలు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు సోమవారం మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధన్నూరి పోతురాజు కుమారుడు సాయి కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో దురదృష్టవశత్తు స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్ద కు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అయన చిత్రపఠనికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘంటించి అయన దశదిన కర్మలకు 15,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని భరోసా నిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయంలో గ్రీవెన్స్ కు 9 అర్జీలు నమోదు



రేపల్లె,(జనం రిపోర్టర్) :. రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం లో రేపల్లె నందు శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించుట జరిగినది సదరు కార్యక్రమమునకు 9 అర్జీలు ఇచ్చినట్లు ఆర్డీవో తెలియజేశారు ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదు వివరములు 1. చెరుకుపల్లి మండలం ఆరుంబాక గ్రామమునకు చెందిన వారు తమ భూమి నిషేధిత భూముల జాబితా నందు నమోదు కాబడి ఉన్నదని కావున సదరు భూములను తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 2. చెరుకుపల్లి మండలం పొన్నపల్లి గ్రామమునకు చెందిన రైతులు వారి భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసిందిగా కోరుతూ ఐదు అర్జీలు 3. చెరుకుపల్లి మండలం నడింపల్లి గ్రామం కు చెందిన రైతులు తమ భూమిని ఆన్లైన్ నమోదు చేయవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 4. కొల్లూరు మండలం రావికంపాడు గ్రామం నుండి ముత్తినేని కృష్ణ అనువారు తమ భూమిని డిస్ప్యూట్ రిజిస్టర్ నందు తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ 5. రేపల్లె మున్సిపాలిటీ 28వ వార్డు నుండి వ్యాకరణం పుష్పావతి అనువారు డ్రైనేజీ సమస్యపై ఇచ్చిన అర్జీ 6. అమృతలూరు మండలం గోవాడ గ్రామ కాపరుస్తులైన రావి నాగ లక్ష్మి అనువారు గోవాడ గ్రామం నందు గల తన భూమిని ఆన్లైన్ చేయవలసిందిగాను మరియు గ్రామ కంట స్థలమునకు పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ కోరుతూ ఒక అర్జీ మొత్తం తొమ్మిది అర్జీలు నమోదయాయని తెలియజేశారు వచ్చిన అర్జ్యులను ఆయా శాఖలకు పంపిన పరిష్కారం ఎలా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

## ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ హరికి ఉత్తమ మెజీషియన్ ఉగాది పురస్కారం...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండంరామగుండం:మార్చ్ 24. స్థానిక ప్రముఖ ఇంద్రజాలికులు మేజిక్ హరి ఉగాది పురస్కారం అందుకున్నారు. "విశ్వావసు నామ తెలుగు సంవత్సరాది" ఉగాదిని పురస్కరించుకొని బిట్ బిట్ డాన్స్ అకాడమీ, దేవ కళాబృందం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక మార్కండేయ కాలనీలోని, ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాల కార్యక్రమంలో స్థానిక ప్రముఖ ఇంద్రజాలికులు, మేజిక్ హరికి ఉత్తమ మెజీషియన్ ఉగాది పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. దాదాపు 40 సంవత్సరాలుగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోనే కాక, పలు రాష్ట్రాలలో తన ఇంద్రజాల ప్రదర్శనలతో అలరించినందుకుగాను హరికి ఈ పురస్కారం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్, కొమ్మ కుమార్ యాదవ్, సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్, కార్యక్రమ నిర్వాహకులు తుమ్మల విజయ్, పులిపాక దేవేందర్, వీర్ల ప్రశాంత్, దాసరి రామస్వామి, జబర్దస్త్ ఫేమ్ వర్షిణి, యూ ట్యూబ్ నటి సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు, మెజీషియన్ శశి ఇంద్రజాలం ఆకట్టుకుంది. కాగా హరి పురస్కారం అందుకోవడం పట్ల రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు సంస్థల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పట్టణ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా



రేపల్లె ,(జనం రిపోర్టర్) :పట్టణంలో సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ ఆఫీస్ వద్ద సిపిఎం ధర్నా....జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయాలి,1344 టిడ్కో ఇళ్ళు పూర్తిచేయాలి,మెప్మా సిబ్బంది అవినీతి దొంగ గ్రూపులు వల్ల మోసపోయాన డ్వాక్రా మహిళలకు న్యాయంచేయాలని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు...లి మున్సిపల్ కార్యాలయం వద్ద భైఠాయించి ధర్నా నిర్వహించటం జరిగింది,ఆనంతరం సమస్యలపై కమిషనర్ కె.సాంబశివరావు వినతిపత్రం ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని సుమారు 200 మందితో వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూలి నూతనంగా ఏర్పడిన జగనన్న కాలనీలో నివాసానికి అవసరమైన కనీస సదుపాయాలు సిమెంట్ రోడ్లు,డ్రైనేజీలు లేవు,వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు,మంచినీళ్ల లేవు,ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసి డోర్ నెంబర్ కేటాయించలేదు ఇంకా మున్సిపాలిటీ పరిధిలోకి రాలేదు హౌసింగ్ వాళ్ళ నిర్వహణలో ఉంది కరెంట్ బిల్లులు బకాయి ఉన్నవి అని అధికారులు ఒకరి మీద మరకరు చెప్తున్నారు,అడ్మిస్ట్రేషన్లో లోపాల వల్ల పేద ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు,కనీసం రేషన్,గ్యాస్ వాహనాలు కూడా జగనన్న కాలనీలో ఇళ్ల వద్దకు రావడం లేదని విమర్శించారు,గత 7సంరాలు క్రితం ఆగిపోయిన 1344 టిడ్కో అపార్టుమెంట్ పనులుప్రారంభించి,పూర్తిచేయాలి,టిడ్కో అపార్టుమెంట్లు లబ్దిదారుల పేరుతో బ్యాంకుల నుండి తీసుకున్న లోన్లు ప్రభుత్వం చెల్లించాలి,ఇల్లు పూర్తి చేయాలి.21వ వార్డు పరిధిలో డ్వాక్రా గ్రూపులలో అవినీతికి పాల్పడిన మెప్మా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి.డ్వాక్రా మహిళల ప్రమేయం లేకుండా దొంగ గ్రూపులు ఏర్పాటు చేశారని గతంలో మున్సిపల్ మరియు మెప్మా వారే పోలీస్ కేసులు పెట్టి ఉన్నారు,అందువల్ల అవినీతితో సంబంధంలేని 21వ వార్డు పరిధిలో డ్వాక్రా గ్రూపులలో సభ్యులు డ్వాక్రాలో యధాతదంగా కొనసాగేలాగా చర్యలు తీసుకోవాలి,పట్టణంలో కలుషితంలేని మంచినీరు ఉదయం, సాయంత్రం రెండుసార్లు అందించాలి. ఇప్పటికే మురుగు వాసనతో పలు సందర్భాలలో 28,1,27 వార్డులలో కలుషితనీరు వస్తున్నవి,ఆస్తిపన్ను ఆధారితంగా పెంచిన ఇంటిపన్నులు రద్దుచేయాలి.19,20,15 వార్డులో ఉమ్మడిగా ఉపయోగించుకుంటున్న దళితుల స్మశానస్థలం చాలని నేపధ్యంలో అదనంగా 5ఎకరాలు



దళితులకు స్మశానస్థలం కేటాయించాలి, ఓల్డెన్ రోడ్డు అభివృద్ధికి భూములు ఇచ్చినా బాధితులందరికీ నష్టపరిహారం అందించాలి,దోమలుని అదుపు చేయాలి,ఎస్సీ,ఎస్టి లు విద్యుత్ సబ్సిడీ పొందేవిధంగా దళితులు ఎక్కువగా నివాసం ఉంటున్న 23,24 వార్డులలో నేతాజినగర్ లో మరియు 20వ వార్డు పరిధిలో వీధిపేర్లను ఎస్సి,ఎస్టి బజార్లుగా ధృవీకరించి,విద్యుత్ సబ్సిడీకి అర్హులైయ్యే విధంగా ఉత్తర్వులివ్వాలి. పట్టణంలో సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రాంగం పూనుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. అనంతరం రేపల్లె తాహసిల్దార్ ఎం. శ్రీనివాసరావుని కలిసి జగనన్న కాలనీలో ఉన్న సమస్యలు మరియు జగన్ అన్నా కాలనీ హౌసింగ్ వాళ్ళ వద్ద నుంచి మున్సిపల్ శాఖ వారికి అప్పగించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది..ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం నేతలు కె.వి లక్ష్మణరావు,కె.అశ్వీరాథం,డి.అగస్టిన్,కే. రమేష్,వై.నవీన్,జె.ధర్మరాజు,డి. శ్రీనివాసరావు,కే.నాంచారమ్మ,రేపల్లె పట్టణంలో పలు వార్డుల్లో సమస్యలను ప్రజలు పాల్గొన్నార...

# కూటమిప్రభుత్వం ఇచ్చినవాగ్దానాలను తక్షణమే అమలు చేయాలి! హామీలు అమలు చేయకపోతే ఉద్యమాలు తప్పవు !!

### - సిపిఐ జిల్లా కార్యదర్శిసి జాఫర్

సింగనమల(జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 9 వ మండల మహాసభ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి, జాఫర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి. నారాయణస్వామి లు హాజరయ్యారు, అంతకు ముందుగా రామాలయం దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి లు జెండాను ఆవిష్కరించారు. అనంతరం 300 మందితో ర్యాలీగా వెళ్లి వాసవి కళ్యాణమండపంలో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టి ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న మితవాద మతోన్మాద కార్పొరేట్ శక్తుల విధానాలను నిరంతరం కమ్యూనిస్టులుగా తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనుకూల సిద్ధాంతాన్ని నరేంద్ర మోడీ మరింత ముందుకు తీసుకుపోయేందుకు పావులు కదుపుతోందని, దేశంలో ప్రాంతాల మధ్య, మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెడుతూ విద్వేషాలను రెచ్చగొడుతోందన్నారు. నరేంద్ర మోడీ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా రాష్ట్రాల హక్కులను హరింప చేస్తోందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే వారిపై నక్సలైట్ అనే ముద్ర వేస్తూ ప్రజాస్వామిక విలువలను అణచివేస్తోందన్నారు. దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పెట్టేందుకు వారికి అనుకూలమైన చట్టాలను తీసుకొస్తోందని, దేశంలో వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడిందని, రైతుల ఆశయాలను రెట్టింపు చేస్తామని అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల అప్పులు పెరిగి పంటలకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దేశంలో నిరుద్యోగుల సంఖ్య పెరిగిపోతోందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మాటలు అడియాశలై ఉన్న ఉద్యోగాలు ఊదరగొడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతున్నారని, కార్పొరేట్ శక్తులకు నరేంద్ర మోడీ ఊడిగం చేస్తున్నారని, కార్పొరేట్ శక్తుల దౌర్భాగ్య పరిస్థితుల నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రజలలో చైతన్యాన్ని తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలన్నారు. అందుకోసం మార్చి 23వ తేదీ నుండి అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14వ తేదీ)వరకు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చామన్నారు.

### సూపర్ సిక్స్ హామీ పథకాలు ఏమయ్యాయి

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ, గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామన్న వాగ్దానాలు ఆవిరై పోయాయని, అవి కూడా స్మశానాల్లో ఊరికి దూరంగా, అణువు గాని చోట ప్లాట్లు కేటాయించడం వల్ల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మొగ్గు చూప లేదన్నారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం కావస్తున్నా ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఏఒక్కటి కూడా అమలు చేయకపోవడం








దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు స్థలం కేటాయించి ఒక్కో ఇంటికి 4 లక్షల రూపాయలు అందించి ఇసుక సిమెంటు ఇనుము ఉచితంగా పంపిణీ చేస్తామన్న వాగ్దానాలు ఏమయ్యాయని కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చిన పాపాన పోలేదన్నారు. ఎన్నికల ముందు ప్రజలను నాడి పట్టుకొని ప్రజలను మోసం చేసే వాగ్దానాలను ప్రలోభ పెట్టి ఓట్లు దండుకొని పీఠం దక్కించుకొని సంవత్సరం పూర్తి అవుతున్నా ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. ఇవి మోసపూరిత వాగ్దానాలు తప్ప మరొకటి కాదన్నారు. హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని హామీలు అమలు చేయకపోతే కమ్యూనిస్టులుగా మెడలు వంచైనా హామీలు అమలుకు ఉద్యమాలకు సంసిద్ధంగా ఉన్నామన్నారు.

### కేంద్ర రాష్ట్రాలలో ఉన్నది నిరంకుశ ప్రభుత్వం

సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి. నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతోందని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు, అకాల వర్షాల వల్ల రైతులు పెట్టిన పంటలు పూర్తిగా నేలకొరిగి రైతులు లబోదిబోమంటుంటే రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం దుర్మార్గమన్నారు. రైతులు, కూలీలు నిత్యం కరువుతో అల్లాడుతుంటే వారు పడుతున్న అవస్థలు ప్రభుత్వాలకు, పాలకులకు పట్టవా? అని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు.

### సిపిఐ నూతన మండలాధ్యక్షుడిగా మధు యాదవ్ సిపిఐ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.

సిపిఐ నూతన మండల కార్యదర్శిగా మధు యాదవ్ సహాయ కార్యదర్శులుగా నేసే మధు, చికెన్ భాషా లను, కౌన్సిల్ సభ్యులుగా 31 మందిని, కార్యవర్గ సభ్యులుగా 11 మందిని ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో, ఏ ఐ వై ఫ్ జిల్లా నాయకులు శ్రీనివాస్ చౌదరి, రైతు సంఘం నాయకులు లలితమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, ఓబుళపతి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బయన్న, చంద్రశేఖర్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, రామ సుబ్బారెడ్డి, రూప్లో నాయక్ జయరాం నాయక్ ఆదినారాయణ సుంకన్న రామాంజనేయులు, నారాయణస్వామి, ప్రభాకర, గంగాధర, విజయ్, కమలమ్మ, లక్ష్మక్క దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కృషి వల్లే వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాధించాం, కార్మికులపై అధికారుల వివక్ష తగదు...!

### సింగరేణి భవిష్యత్ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టియుసి ఎల్లప్పుడూ పోరాటం చేస్తుంది....

### ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్...

రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 24. రామగుండం-1 ఏరియాలోని జీడీకే ఓసీ-5 గేట్ వద్ద నిర్వహించిన కార్మికుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్,ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి ఆర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, వేలాది కుటుంబాల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా అడ్డుకోవడమే కాకుండా, బినామీలకు బొగ్గు గనులను అప్పగించడంలో గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వమే ప్రధాన కారణమని విమర్శించారు. అప్పుడు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా, ఇప్పుడు అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు.సింగరేణి లోని 25,000 కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడలేని విధంగా రూ.5,000 లాభాల వాటా ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సాధ్యమైందని, అలాగే పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని కలిసి సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంలో ప్రభుత్వ హస్తక్షేపం అవసరమని, విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వెల్లడించారు.అనంతరం మేనేజర్ గబేలా తో పలు




అంశాలపై చర్చించారు.

### సింగరేణి భవిష్యత్ అభివృద్ధి కోసం:- 800 మెగావాట్ల అదనపు థర్మల్ విద్యుత్ కేంద్రం త్వరలో ప్రారంభం,

మెటల్ మైనింగ్, సోలార్ విద్యుత్, విండ్ పవర్ లాంటి కొత్త రంగాల్లో విస్తరణ,కార్మిక సంక్షేమం కోసం హౌసింగ్, మెడికల్ బోర్డు సమస్యల పరిష్కారం, అలవెన్స్ పై ఐటీ మాఫీపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది.ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు దాస్,ఆర్ జి -2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జాయింట్ జనరల్ సెక్రటరీ గండ్ర దామోదర్, గడ్డం కృష్ణ, దశరథం, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ సమ్మయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జనగామ శ్రీనివాస్, బేబీ శ్రీనివాస్, మంద రమేష్, పుట్ట రమేష్, బ్రాంచ్ సెక్రటరీలు గుండేటి శ్రీనివాస్, తాటికొండ ఆంజనేయులు, ఎదులాపురం శ్రీనివాస్, పిట్ సెక్రటరీ ఆంజనేయులు, సంపత్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రభుత్వాలు రుణ మంజూరుకు రేషన్ కార్డు తప్పనిసరి చెయడం సిగ్గుచేటు...

### స్కీములు, రుణాలు అంటూ ప్రజలను వెర్రివాళ్లను చేయకండి... -మద్దెల దినేష్..

రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం: మార్చ్ 24. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని, షరతులు లేకుండా అర్హులకు రుణాలు ఇవ్వాలని ఫైట్ ఫర్ బెటర్ సోసైటీ నాయకులు మద్దెల దినేష్, గడప శ్రీకాంత్, రేణుకుంట్ల నరేందర్,కొమ్ము చందు యాదవలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకానికి సంబంధించి ప్రభుత్వం నిబంధనలు సడలించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం అనేక నిబంధనలతో కూడుకొని ఉండటం వల్ల చాలామంది నిరుద్యోగులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలను సడలించాలన్నారు. రేషన్ కార్డులు, రాబడి ధృవీకరణ పత్రాలు, బ్యాంకు సూరిటీలు, ఇంటర్వ్యూల విషయంలో సడలింపులు ఇవ్వాలన్నారు.రేషన్ కార్డులు ఇవ్వలేని ప్రభుత్వాలు తమ పథకాలను ఉపయోగించుకోండి, రుణాలు తీసుకోండి, వ్యాపారాలు పెట్టుకోండి అని కల్లబొల్లి కబుర్లు చెప్పి నిరుద్యోగ యువతను,ప్రజలను వెర్రివాళ్లనుచేయడం సరైంది కాదని విమర్శించారు.ఇన్కమ్ సర్టిఫికెట్ ఖచ్చితంగా ఉండాలని నిబంధనల వాళ్ళ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, సంబంధిత కార్యాలయాల చుట్టూ పడిగాపులు పడుతున్నారని, కావున రేషన్ కార్డులు వార్షిక ఆదాయం ధ్రువీకరణ పత్రాలు ఉండాలని కోరడం జరుగుతుందని, అవి లేక సమయానికి అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కావున పథకం పై అనేక ఆంక్షలు సవరించాలని,ఈ పథకం నిర్ణీత రోజులు కాకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## ఈ నెల 26వ తేదీన జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డిటిసి) లో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాల వేలం జిల్లా ఎస్పీకె.నారాయణ రెడ్డి, ఐపీఎస్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మార్చి 24 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలలో వదిలివేయబడిన/గుర్తు తెలియని 148 వాహనాలను సేకరించి డిటిసి లో డాంప్ చేయడం జరిగింది. ఇట్టి వాహనాలను ఈ నెల 26 వ తేదీన జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం(డిటిసి) బహిరంగ వేలం వెయ్యడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీతెలియజేయడం జరిగింది. ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీ కి దరఖాస్తు చేసుకోవాలని, ఇట్టి వాహనాల వివరాలను జిల్లా పోలీస్ సోషల్ మీడియాలో కూడా అందుబాటులో ఉంచడం జరిగింది అని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్ తెలియజేయడం జరిగింది.

## ప్రపంచ జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం.

## లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.గౌతమి.




ఎటపాక, ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ జాతీయ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గౌతమి ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ,అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గౌతమి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ సామాజిక బాధ్యత, వ్యాధి నివారణలో అందరూ ప్రతేక శ్రద్ద వహించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ర్యాలీలో భాగంగా టిబిని అంతం చేద్దాం టీబీని నివారిద్దాం, టిబిని సమాజం నుంచి తరిమేద్దాం అంటూ నినాదాలు చేసారు. మద్యపానం,ధూమపానానికి దూరంగా ఉండాలని,క్షయ ఒక అంటూ వ్యాధి,ఈ వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు సూక్ష్మ క్రిములు తుంపర్ల ద్వారా గాలిలో కలిసి వ్యాధిని ఆరోగ్యవంతులకు వ్యాపింప చేస్తాయి. ఒక టీబీ వ్యాధిగ్రస్తుడు చికిత్స తీసుకోకుంటే తన వ్యాధిని సంవత్సర కాలంలో ఎక్కువ మందికి వ్యాపింప చేయగలరని గర్భిణి మహిళలు మరియు పిల్ల తల్లులకు తొందరగా సంక్రమించే అవకాశం ఉన్నదని,రెండు వారాలకు మించి దగ్గు ఉండటంవల్ల దగ్గినప్పుడు తెమడ పడడం దానితోపాటు రక్తము పడడం,రాత్రిపూట జ్వరం రావడం, చాతిలో నొప్పి రావడం, బరువు తగ్గడం,ఆకలి మందగించడం మొదలైన లక్షణాలు ఉన్నచో క్షయ వ్యాధినిగా అనుమానించి, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కానీ ఏదైనా ప్రభుత్వ ఆసుపత్రిలో గాని అనుమానితిని కఫం, పరీక్ష, ఎక్స్రే పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చుని,ఉచితంగా మందులను ప్రొవైడర్స్ ద్వారా రోగులకు అందజేస్తామని,ఈ వ్యాధి నివారణకు చికిత్స ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా వాడవలసి ఉంటుందని, అలా వాడిన వారికి ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందని సరిగ్గా మందులు వాడకపోవడం వల్లన గాని,వ్యాధి ముదిరిన వారికి, లేదా ఒకసారి తగ్గి మళ్ళీ వ్యాధి తిరగబెట్టిన వారికి చికిత్స వాడవలసి ఉంటుందని ఈ చికిత్సను ఆరు నెలల నుంచి 18 నెలల వరకు వాడాలని, ఈ చికిత్స కొరకు ప్రభుత్వం ఒక్కొక్కరికి సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు పెడుతుందని, క్షయ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు, మరియు మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని, క్షయ రోగి మందులు వాడు సమయములోని-క్షయ్ పోషణ యువజన ద్వారా ప్రతినెల 500 రూపాయలు డిబిటి ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ ని-క్షయ్ మిత్ర (దాత)లు సహకారముతో అదనపు పౌష్టికాహారణ అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపి హెచ్ ఈఓ, సూపర్వైజర్ స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ మున్సిపాలిటీ వారి సౌజన్యంతో చలివేంద్రాలు ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య..



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ( జనం రిపోర్టర్ ) : నందిగామ పట్టణంలో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని, నందిగామ మున్సిపాలిటీ వారి సహకారంతో పట్టణంలో 7 చలివేంద్రాలను నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ రమణబాబు మరియు కూటమినేతలతో కలిసి ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి సరఫరా తప్పనిసరి అని, అన్ని ముఖ్య ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చిపోతున్న ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం అందించేందుకు, ప్రతి గ్రామంలోనూ చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని ముఖ్య కేంద్రాలలో, గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల కోసం నిరంతరం సేవలు అందించడంలో అందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యం తగదు. డాక్టర్ సుష్మా




రాజవొమ్మంగి, మార్చి 22 జనం రిపోర్టర్ :అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని రాజవొమ్మంగి,లాగరాయి,జడ్డంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈకార్యక్రమంలో భాగంగా రాజవొమ్మంగి వైద్యాధికారిని డాక్టర్ సుష్మా ఆధ్వర్యంలో సిబ్బందితో గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మా మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం,బరువు తగ్గటం వంటి లక్షణాలు ఎవరికైనా ఉన్నట్లయితే స్థానిక పి హెచ్ సి లకు వెళ్ళాలని,నిర్ధారణ పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పద్మావతి,హెచ్ఎస్ సుధాకర్,హెచ్ విలు లక్సమమ్మా,రత్నబ్బాయి తదితరులతో పాటు ఏఎన్ఎంలు,ఆశాలు,బాలురు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శివప్రసాద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు




రేపల్లె (జనం రిపోర్టర్) :రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఆశీర్వచనాల నడుమ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కూటమి నేతలు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా జన్మదిన వేడుకల్లో పాల్గొని శివప్రసాద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ మంత్రి సత్యప్రసాద్ చొరవతో నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. తరలివచ్చిన కార్యకర్తల ఆశలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఈ మేరకు నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చిన కూటమి నేతలకు, ప్రజలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేకును కత్తిరించి స్వీట్లు పంపిణీ చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ పంతాని మురళీధర రావు, తాత ఏడుకొండలు, కొలసాని రాము వెనిగల్ల సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

## పేదలను దోచుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లారీ స్కీమ్ తెచ్చింది

## బిజెపి మండల అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ డాక్టర్ మంగ లావణ్య



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/(జనం రిపోర్టర్) :పేదలను దోచుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ స్కీము తెచ్చిందని అమరచింత మండల రూరల్ అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ డాక్టర్ మంగా లావణ్య ఆరోపించారు సోమవారం ఆమె అమరచింతలో మాట్లాడుతూ, ఎల్ఆర్ఎ ఎస్ ను రద్దు చేసి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలక్షన్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీముని ప్రజలకు ఉచితంగా చేయాలని కోరారు.గత ఎలక్షన్ లో అధికారం కోసం ఉచిత హామీల ఉచిత పథకాల పేరు మీద ఎల్లారీస్ ను ఉచితం చేస్తామని ప్రజలకు తీయని మాయమాటలు చెప్పి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎల్ఆర్ఎస్ పేరు మీద దందా మొదలు పెట్టిందని మండిపడ్డారు.స్థలాలు ఉన్న(ప్లాట్) నిరుపేద ప్రజలకు ఫోన్లు చేసి మరీ ఎల్ఆర్ఎస్ కట్టకపోతే మీయొక్క స్థలాలు ఇబ్బందికరంగా మారుతాయని మరీ బెదిరింపులకు ప్రభుత్వం పాల్పడుతుందని ఈ విధమైన ధోరణి ప్రజాస్వామ్య బద్దం కాదని హితవు పలికారు. మారుమూల గ్రామాలలో ఉన్న నిరుపేదలు నివాస స్థలాలను కాయకష్టం చేసుకుని నివాస స్థలాలను కొన్న నిరుపేద ప్రజలకు ఉచిత చేస్తామన్న హామీ నిలబెట్టుకోకుపోవడమే కాక వారి కాయ కష్టాన్ని దోచుకోవడమే అవుతుందని, పైగా ఎల్లారీస్ విషయం సుప్రీంకోర్టులో కూడా కేసు నడుస్తున్న ప్రజల నుండి ఈ విధమైన వసల్లు పాద్పడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ పైన ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మరిచి అమాయకులైన గ్రామ ప్రజలకు ప్రభుత్వ అధికారులు ఫోన్ చేసి మరీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈ సందర్భంగా లావణ్య ప్రజలకు ధైర్యం చెబుతూ ప్రస్తుతం ఎల్ ఆర్ ఎస్ కట్టకపోయినా ఏమి కాదని,ప్రజలు ధైర్యంగా ఉండి,వారికి సంబంధించిన స్థలాలలో భవిష్యత్తులో ఎప్పుడైనా ఇంటి నిర్మాణం చేపట్టే సమయంలో బి ఆర్ ఎస్( బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ) ద్వారా అయినా అనుమతులు పొంది ఇంటి నిర్మాణం చేపట్టవచ్చును.కానీ ఇవన్నీ దాచిపెట్టి ప్రజలను భయపెట్టి గ్రామాలలో కాయ కష్టం చేసుకొని నివసించే నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలను భయపెట్టి వసూళ్లకు పాల్పడడమే అని ఇది ఒక ప్రభుత్వం చేస్తున్న తీరు కాదు ఒక ప్రైవేట్ ముఠా దందాల అనిపిస్తుందని ఆమె విమర్శించారు.

## గోదావరిఖని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు కోరు కంటి చందర్ మీడియా సమావేశం



రామగుండం:(జనం రిపోర్టర్) :గోదావరిఖని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు కోరు కంటి చందర్ మీడియా సమావేశం, పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎక్కడ చూసినా నీళ్ళు రావడం లేదని రైతులు ఆందోళనలు చేస్తున్నారని ఆయన అన్నారు.నీళ్ళు అందకా పంట పొలాలలు ఎండిపోతుంటే ఎండలు ఎక్కువకొడుతున్నాయి అంటూ కుంటీ సాకులు చెప్తుంది కాంగ్రెస్ సర్కార్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ, కేసిఆర్ మీద కోపంతో కుట్రపూరితంగానే కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.శాసన సభలో ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా కాళేశ్వరం ప్రాజెక్టు విలువ తెలియజేస్తామన్నారు..ఎన్ డి ఎస్ ఏ నివేదికలు కూడా కాళేశ్వరం సురక్షితం అని తేల్చి చెప్పిందని గుర్తు చేశారు.రైతుల పంపు పొలాలకు నీళ్ళు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాంది కదా అని ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టు రిపేరు చేయకుండా గోదారినీ ఎండబెట్టాలి, రానున్న రోజుల్లో ప్రజలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కాంగ్రెస్ మంత్రి ఉత్తమ్ కుమార్ కాళేశ్వరం సేఫ్ అంటు ఒప్పుకున్నారని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది, కొట్టుకుపోయిందని కాంగ్రెస్ పార్టీ ఎన్ని దుష్ప్రచారాలు చేసారని, కానీ వర్షా కాలంలో 8 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని మేడిగడ తట్టుకొని నిలిచిందన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు గోదారి నిండుకుండలా వుంది. రామగుండం లో ఉన్న కాంగ్రెస్ నాయకులు వెళ్లి గోదారి చూస్తే తెలుస్తుందని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనం తో రైతులను ఇబ్బందులు పెడుతున్నారు2 కోట్ల 90 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోచుకునేందుకు కళేశ్వరాన్ని ఎండబెట్టారని ఆరోపించారు.రైతులు చస్తే మాకేంటి, ఇసుక అమ్ముకోవాలే అనే



లక్ష్యమే కాంగ్రెస్ కు వుందన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు మేడిగడ్డ రిపేరు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.మేడిగడ్డ రిపేరు చేసే వరకు వెంట పడతాం అని హెచ్చరించారు. కోరకంటి చందర్ మాట్లాడుతూ..స్వరాష్ట్రంలో సాగు తాగు నీటి కష్టాలు తీర్చడానికి అపర భగీరథుడు గా కాళేశ్వరం నిర్మించారు కేసీఆర్ అని అన్నారు.కాళేశ్వరం ఎండబెట్టి కుట్రలు చేసింది రేవంత్ రెడ్డి సర్కార్..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో చెప్పిన అబద్ధాలను నిజం చేయడానికే గోదారి నీ ఎండబెట్టారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేసిన కుట్రలను వివరించడానికి 180 కిలో మీటర్ల పాదయాత్ర చేపట్టామని తెలిపారు.విజయవంతం అయినా పాదయాత్రను చూసి కాంగ్రెస్ నేతలు తట్టుకోవడం లేదన్నారు.ఈ సందర్భంగా పాద యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారిని శాలువా తో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సత్కరించారు.

## నీటిని నిలువ చేసుకొని పొదుపుగా వాడుకోవాలి

## మునిసిపల్ కమిషనర్ రవిబాబు



అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :అమరచింత మున్సిపాలిటీ లోని ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని నీటి ఎద్దడిని నివారించుకోవాలని మున్సిపల్ కమిషనర్ రవిబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలంలో ప్రజలు నీటిని పొదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. ఏప్రిల్ మే జూన్ నెలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఏర్పడుతుందని ముందు జాగ్రత్తగా ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఆయా వార్డుల్లో తమ సిబ్బంది నీటిని వదిలినప్పుడు ప్రజలు నీటి సంపులోనూ, అలాగే డ్రమ్ములోనూ నీటిని నిల్వ చేసుకొని వాడుకుంటే నీటి ఎద్దడి నివారించడానికి వీలవుతుందని ఆయన సూచించారు. ప్రజలు సహకరించి నీటి ఎద్దడి ఏర్పడకుండా మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## కన్నెపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమీషనర్.....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 24. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం కన్నెపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి, సిబ్బంది తో మాట్లాడడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్



పరిధిలోని గ్రామాలు శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వస్తాయి. పోలీస్ స్టేషన్ పనిచేస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ ఎస్ఐ గంగారాం ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మావోయిస్టుల వివరాలు పోస్టర్ ను పరిశీలించి, వారి గురించి సిబ్బంది ని అడగడం జరిగింది. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కన్నెపల్లి పోలీస్ స్టేషన్ భవనం ను పరిశీలించి, జరుగుతున్న పనులు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఎస్ ఐ బి ఇన్స్పెక్టర్ కర్ణాకర్, ఎస్ఐ గంగారాం ఉన్నారు.

## అంబలి కేంద్రం ను ప్రారంభించిన ఎస్ఐ కుర్మయ్య



నర్వ /వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) :నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో అంబలి కేంద్రం నిర్వహించిన హెూటల్ అంజయ్య. ఈ కార్యక్రమం లో నర్వ మండల ఎస్సై కురుమయ్య చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించారు.ఎస్ఐ కుర్మయ్య అంజయ్య ను శాలువాతో సత్కరించి,అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ విష్ణు, గ్రామ పెద్దలు ఎం భగవంతు,రాజేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, రవీందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ రాములు, వడ్ల బాలస్వామి,ఎం సాయిలు, నరసింహులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం ఎస్సై కుర్మయ్య మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాలు అమర్చాలని గ్రామ పెద్దలకు తెలియజేశారు.కెమెరాలతో గ్రామాలలో దొంగతనాలు,రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలతో కాపాడుకోవచ్చని ఎస్సై తెలియజేశారు.

## వచ్చిన జమాల్ ఖాన్ కు సన్మానం.



ఎటపాక (జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు.నిస్వార్థపరుడు సమాజ సేవకుడు ఆయుర్వేద వైద్యుడు జెకె టెస్ట్ పౌండర్ అయినా జమాల్ ఖాన్ పవిత్ర ముస్లిం పవిత్రమైన రంజాన్ ఉపవాసాల నెలలో పవిత్రమైన దేవాలయం మక్కా మదీనా వెళ్లి దర్శించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనకు చింతూరు మండలం నిమ్మలగూడెం గ్రామంలో ఆయుర్వేద ఆసుపత్రి నందు కూనవరం మండల టిడిపి శ్రేణులు అరకు పార్లమెంట్ ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు మండల ప్రధాన కార్యదర్శి అప్పారావు చలికాని ఉమామహేశ్వరరావు అలాగే ముస్లిం పెద్దలు ఎస్ డి సుషి షేక్ అహ్మద్ భాషా డాక్టర్ జమాల్ ఖాన్ దుశ్శాలువాతో సన్మానించడం జరిగింది అలాగే వారు అక్కడ వారి ప్రయాణం గురించి అడిగి తెలుసుకోవడం వారి అనుభవాలను మాకు తెలియజేయడం జరిగింది ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతు మీరు మీ పవిత్రనెల రంజాన్ పవిత్ర మాసంలో మీ పవిత్ర దేవాలయం సందర్శించి మరల స్వదేశా తిరిగి రావడం మాకు చాలా ఆనందంగా సంతోషంగా ఉందని ఇకముందు మీ సేవలు మరింత అందించాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## ఎన్నికల అధికారిగా అడ్వకేట్ పిల్లి విజయ్ కుమార్.



పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు బార్ అసోసియేషన్ వార్షిక సమావేశం సోమవారం సివిల్ కోర్టు ఆవరణంలో జరిగింది. ఈ సమావేశంలో ఈ నెల 27న పొన్నూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, కార్యవర్గ ఎన్నిక లు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారిగా సీనియర్ అడ్వకేట్ పిల్లి విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన నామినేషన్లు స్వీకరించబడునని, 27వ తేదీన బార్ అసోసియేషన్ ఎన్నిక జరుగునని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా న్యాయవాదులందరూ పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకొని అధ్యక్ష ,కార్యదర్శులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com